జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## ఎన్డీయే వైపే ఎగ్జిట్ పోల్స్

- 40 ఎగ్జిట్‌పోల్స్‌లో ఐదు వైసీపీకి
- మిగిలిన 35 కూటమి వైపే
- లోక్‌సభలోనూ కూటమికే ఓటు
- ఏపీలో కూటమికే పగ్గాలు
- జగన్ సర్కారు పతనాన్ని శాసించిన ఏపీ ఓటర్లు
- వైసీపీకి జై కొట్టిన జగన్ అనుకూల పెయిడ్ చానెల్స్
- మార్పు కోరిన ఆంధ్రా ఓటరు

3లో..

# అవును.. జవహర్ రెడ్డి గెలిచారు!

- కూటమి ఓడింది.. జగన్ గెలిచారు
- బదిలీపై కూటమి ఫిర్యాదులు బేఖాతరు
- కేంద్రంలో జగన్ మాటే గెలిచింది
- అందుకే సీఎస్ బదిలీ ఆగింది
- బీజేపీ ముందుచూపుతోనే జగన్కు అభయం?
- రాజ్యసభలో ఇంకా వైసీపీతో అవసరం
- బీజేపీ రాజనీతిలౌక్యంలో విజేత జగన్
- జవహర్‌ను కొనసాగించడంలో జగన్ సక్సెస్
- సోషల్ మీడియాలో ఆసక్తికర కథనాలు



(మార్తి సుబ్రహ్మణ్యం)

"డీజీపీ-సీఎస్‌లో ఎవరిని త్యాగం చేస్తావని జగన్ను మోడీ అడిగితే..పోలింగ్-కౌంటింగ్లో అధికారుల నిర్ణయాలే ముఖ్యం కాబట్టి, సీఎస్ ను ఉంచమని చెప్పినట్లు అగ్రహారం టాక్. ఇది తెలియని చాలామంది మోదీ ఏదో జగన్కు వ్యతిరేకం అనుకుని మురిసిపోతు న్నారు" ఇదీ కొద్దిరోజుల నుంచి సోషల్ మీడియాలో.. ఏపీ సీఎస్ జవహర్ రెడ్డిపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా, ఆయన కొనసాగడానికి కారణాలంటూ వచ్చిన విశ్లేషణ.

అవును మరి..జవహర్ రెడ్డి నిజంగా గెలిచారు. ఎన్డీయే ఎంత గొంతు చించుకున్నా, చంద్రబాబునాయుడు ఎన్ని లేఖలు రాసినా..బీజేపీ 'బాసుణి' పురందేశ్వరి ఎన్ని లేఖలు రాసినా, జనసేన దళపతి పవన్ అరిచి మిగతా..2లో

## సీఎస్‌గా జవహర్ రెడ్డి ఉంటే మూర్తి యాదవ్ ప్రాణానికి హాని

- అధికారం అడ్డపెట్టుకుని పేదల భూములు కొట్టేసేందుకు కుట్ర
- కీలక పాత్రధారిగా పెద్దసారు (సీఎస్)
- దాదాపు రూ. 2 వేల కోట్లు విలువ చేసే 800 ఎకరాల భూములను సీఎస్, ఆయ కుమారుడు, ఆయన బినామీలు కొట్టేశారని జనసేన నేత మూర్తియాదవ్ ఆరోపణ
- ఆరోపణలు వస్తే నిరూపించుకోకుండా మూర్తియాదవ్‌కు బెదిరింపులు
- పెద్ద సారు అల్లుడే మాఫియా అంతా తిప్పుతున్నాడని వార్తలు వస్తుంటే ఎందుకు స్పందించరు?
- ఈ త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు.. ? విశాఖ, విజయనగరం జిల్లాల కలెక్టర్లు ఇతను మీకు ఎలా తెలుసు? తెలిస్తే ఎలా తెలుసో చెప్పండి
- తెలుస్తే ఎవరు పరిచయం చేశారు. పెద్దసారేనా? పేదల భూములను కొట్టేయడానికి పంపారా?
- ఎన్నికల కౌంటింట్ సక్రమంగా జరిగే అవకాశం లేదు
- సీఎస్ పదవి నుండి వెంటనే జవహర్ రెడ్డిని ఎలక్షన్ కమిషన్ తప్పించాలి
- భూ దందాలో ఆరోపణలు వస్తున్న సీఎస్‌పై విచారణకు వెంటనే గవర్నర్ ఆదేశించాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య





మంగళగిరి,మహానాడు: దాదాపు రూ. 2 వేల కోట్లు విలువ చేసే పేదల భూములను పెద్ద సారుగా చెప్పబడుతున్న సీఎస్ ఆయన కుమారుడు, వారి బినామీలు కొట్టేసేందుకు యత్నిస్తున్నారని... దాన్ని ప్రశ్నించిన జనసేన నేత మూర్తియాదవ్ ను బెదిరిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు.

భూ దందా ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్ రెడ్డి సీఎస్‌గా కొనసాగితే 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదని.. భూ దందాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎస్ పై రాష్ట్ర గవర్నర్ వెంటనే విచారణకు ఆదేశించాలని. ఎలక్షన్ కమిషన్ సీఎస్ పదవినుండి జవహర్ రెడ్డిని తప్పించాలని.. భూ దందాపై రాజేంద్రనాథ్ రెడ్డి సుమోటో కేసు నమోదు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

విశాఖలో భూ దందాపై వర్ల రామయ్య ప్రశ్నల వర్షం.. త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు? ఈ త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు.. ? విశాఖ కలెక్టర్ మల్లికార్జున, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిలకు ఇతను ఎలా తెలుసు? తెలిస్తే ఎలా తెలుసో చెప్పాలి. తెలిస్తే ఎవరు పరిచయం చేశారు? పెద్దసారేనా, వారి తనయుడా? పేదల భూములను కొట్టేయడానికి పంపారా? పేదల భూములను అప్పనంగా అతి తక్కువ ధరకే ఎలా కొట్టేశారు... అక్రమంగా పేదలను భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు? కార్తిక అప్పల మిగతా..2లో



## రేవంత్.. మీవి వికృత పోకడలు.. అందుకే రావడం లేదు

- తెలంగాణ అవతరణ దినోత్సవ ఉత్సవాలకు కేసీఆర్ దూరం
- సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేసీఆర్

హైదరాబాద్, మహానాడు: మీ వికృత పోకడలు.. తెలంగాణ చరిత్ర-పోరాట స్ఫూర్తిని అవమానించే వైఖరికి నిరసనగా ఆదివారం నిర్వహించే తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని తాను బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆ మేరకు ఆయన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. మిగతా..2లో

## తెలంగాణలో నువ్వా..నేనా?


- పార్లమెంటు స్థానాల్లో ఆసక్తికరం
- పీపుల్స్ పల్స్ సర్వే ఫలితాలు
- వినిపించని కారు మాట
- కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోరు
- కాంగ్రెస్‌కు 7-9, బీజేపీకి 6-8
- బీఆర్ఎస్‌కు 0-1, ఎంఐఎంకు 1
- మూడుచోట్ల ముక్కోణపు పోటీ

హైదరాబాద్,మహానాడు: తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్, బీజేపీ మధ్య నువ్వా, నేనా అన్న విధంగా పోరునడిచింది. పీపుల్స్ పల్స్ సర్వేలో కాంగ్రెస్ 7-9, బీజేపీ 6-8, బీఆర్ఎస్ 0-1, ఎంఐఎం 1 గెలుపొందే అవకాశాలున్నట్లు వెల్లడిరచింది. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాల్కెన బీఆర్ఎస్ పార్టీకి ఒక్క పార్లమెంట్ స్థానం కూడా దక్కే అవకాశాలు లేవని పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి, నల్గొండ, భువనగిరి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందే అవకాశం మిగతా..2లో

## పీపుల్స్ పల్స్ సర్వేలో కూటమి జయకేతనం

- టీడీపీ, జనసేన, బీజేపీకి 111-135 స్థానాలు
- వైసీపీకి 45-60 స్థానాల్లో గెలుపు అవకాశాలు
- పార్లమెంటు స్థానాల్లోనూ కూటమిదే జోరు
- టీడీపీ 13-15, జనసేన 2, బీజేపీ 2-4 స్థానాలు

అమరావతి,మహానాడు: పోలింగ్ తర్వాత కౌంటింగ్‌కు ముందు పీపుల్స్ పల్స్ సంస్థ నిర్వ హించిన పోస్ట్ పోల్ సర్వేలో కూటమి అత్యధిక స్థానాలు సాధించి పీఠం మిగతా..2లో




## కౌంటింగ్ రోజు ర్యాలీలకు అనుమతి లేదు

- స్పష్టం చేసిన సీఈవో వికాస్ రాజ్



హైదరాబాద్,మహానాడు: ఈ నెల 4న ఉదయం 8 గంటలకు లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదలవుతుందని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు ఉంటుందని.. 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు షురూ అవుతుందని ప్రకటించారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు వెళ్లేందుకు అనుమతి ఉండదని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు. అలాగే, కౌంటింగ్ ఏజెంట్లు, సిబ్బందికి సైతం సెల్ ఫోన్స్ అనుమతి మిగతా..2లో



## పిఠాపురంలో లక్షకు ఐదు లక్షలు బెట్టింగ్

(రమణ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పుడు అందరి చూపు పిఠాపురం నియోజకవర్గంపైనే ఉంది. పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ గెలుస్తాడా? వంగా గీత పైన విజయం సాధిస్తాడా?

ఒకవేళ పవన్ కళ్యాణ్ గెలిస్తే ఎంత మెజారిటీ వస్తుంది? ఇక నేడు రాబోతున్న ఎగ్జిట్ పోల్స్ పవన్ కళ్యాణ్ మిగతా..2లో

## దశాబ్ది వేడుకలకు గవర్నర్‌కు రేవంత్ ఆహ్వానం



హైదరాబాద్, మహానాడు: గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయనను ఆహ్వానించారు. ఈ వేడుకలను ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు.



ప్రెస్ కౌన్సిల్‌కు సాక్షిపై ఫిర్యాదు చేశాం

4లో



నేడు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధం

6లో




వైసీపీకి చుక్కెదురు

7లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 02, జూన్ 2024



గన్నవరం విమానాశ్రయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన నేతలు, కార్యకర్తలు

## సీఎస్‌గా జవహర్ రెడ్డి ఉంటే
# మూర్తి యాదవ్ ప్రాణానికి హాని

(మొదటిపేజీ తరువాయి..)

పైడమ్మ భూమిని తక్కువ ధరకు కొట్టేసి రిజిస్ట్రేషన్ చేయించకున్న తీరే వీరి భూ దందాకు ఉదాహరణ.

### సీఎస్‌పై గవర్నర్ విచారణకు ఆదేశించాలి

అధికారులపై ఆరోపణలు వస్తే పాలన యంత్రాంగం, ఏసీబీ ఊరుకుంటుందా? వెంటనే ఎంక్వైరీ వేసి నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోమని చెబుతారు. ఇప్పుడు చేతులు అన్ని సీఎస్ వైపు చూపిస్తున్నాయి. వెంటనే గవర్నర్ సీఎస్ పై విచారణకు ఆదేశించాలి.. సీఎస్ పదవినుండి జవహర్ రెడ్డి పక్కనపెట్టాలి. భూ దందాపై ఏసీబీ రాజేంద్రనాథ్ రెడ్డి వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలి.

ఏసీబీలో నిజాయతీగలిగిన అధికారికి ఆ కేసును అప్పగించాలి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎస్ అధికారంలో ఉంటే ఎన్నికల కౌంటింగ్ సక్ర మంగా జరిగే అవకాశం లేదు. కౌంటింగ్ సంబం ధించిన ఏ ఒక్క ప్రకటన సీఎస్ చేయడానికి వీలు లేకుండా చూడాలి. వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోని సీఎస్ ను పదవి నుండి తొలగిం చాలి. ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా చూడాలి.

### విశాఖ భూ దందాపై సీబీఐతో విచారణ చేపట్టాలి

B పట్టాలు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీల భూముల దగ్గరకు వెళ్లి సీఎస్ చూసి వస్తారు. తరువాత త్రిలోక్ ముఠా గద్దలాగా అక్కడ వాలి పేదలను భ్రమ పెట్టి భూములను కొట్టేస్తున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కోరాల్సిన అధికారి ఇలా చేయం కరెక్టేనా? త్రిలోక్ ముఠా కంచే వేయడానికి వెళితే రైతులు తిరగబడ్డారు. సీఎస్‌ను కూడా బూతులు తిట్టారని వార్తలు వస్తే ఎందుకు స్పందించడం లేదు.

తప్పు చేయకుంటే దానికి నాకు సంబంధంలేదని ఎందుకు ఖండించడంలేదు? సీఎస్ పేరు చెప్పి ముఠా పేట్రేగి పోతున్నారని వార్తలు వస్తుంటే జవహర్ రెడ్డి ఎందుకు నోరు మెదపరు? ఈ భూ దందాపై గవర్నర్ పూర్తి విచారణకు ఆదేశించాలి. సీబీఐతో గాని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితోగాని విచారణ చేపట్టి భూ దందాలో ఉన్న కుట్రదారులందరిని బయట పెట్టి కటకటాల్లోకి నెట్టాలి.

## పీపుల్స్ పల్స్ సర్వేలో
# కూటమి జయకేతనం

(మొదటిపేజీ తరువాయి..)

ఎక్కబో తోందని వెల్లడిరచింది. సర్వేలో పేర్కొ వివరాల ప్రకారం టీడీపీకి 95-110, జనసేనకు 14-20, బీజేపీకి 2-5 సీట్లు, వైసీపీకి 45- 60 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి 52 శాతం, వైసీపీకి 44 శాతం, కాంగ్రెస్‌కు 1 శాతం, ఇతరులకు 3 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 పార్లమెంటు స్థానాల్లో టీడీపీ 13-15, జనసేన 2, బీజేపీ 2-4 స్థానాలు కైవసం చేసుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. వైసీపీ 3-5 పార్లమెంటు స్థానాలను గెలిచే అవకాశం ఉందని తెలిపింది. కూటమి కి 50-54 శాతం, వైసీపీకి 42-45 శాతం, కాంగ్రెస్‌కు 1-2 శాతం, ఇతరులకు 3-4 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. కూటమి 111-135 అసెంబ్లీ స్థానాలు, వైసీపీ 45-60 స్థానాలు గెలుపొందే అవకాశం ఉందని వెల్లడిరచింది.

### 54 శాతం మంది కూటమి వైపే మొగ్గు

ఏపీలో గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వ పాలన పట్ల 48 శాతం తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేయగా 32 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

వైసీపీకి మరోసారి అవకాశం ఇస్తారా అని అడగ్గా 51 శాతం ఇవ్వమని, 42 శాతం ఇస్తామని చెప్పారు. ఈ ఎన్నికల తర్వాత ప్రస్తుత సీఎం జగన్ ముఖ్యమంత్రి కావాలని 38 శాతం, చంద్రబాబు కావాలని 40 శాతం మంది, పవన్ కళ్యాణ్ కావాలని 12 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని సర్వే వివరాలను బయటపెట్టింది. ప్రధానమంత్రి ఎవరు కావాలని అడిగినప్పుడు నరేంద్రమోదీకి 48 శాతం, రాహుల్ గాంధీకి 38 శాతం మంది మద్దతు తెలిపారు. ఏపీలో ఏ పార్టీ గెలుస్తుందని వ్యక్తిగత అభిప్రాయం కింద అడిగినప్పుడు 54 శాతం మంది కూటమి వైపు, 44 శాతం వైసీపీ వైపు నిలబడ్డారు అని పేర్కొంది.

ఏపీ అభివృద్ధికి ఏ పార్టీ అధి కారంలోకి వస్తే బాగుంటుందని ప్రశ్నించగా, 52 శాతం మంది కూటమికి, 41 శాతం మంది వైసీపీ అని చెప్పారని వివరించింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై పీపుల్స్ పల్స్ సంస్థ మే 16 నుంచి 20 వరకు పోస్ట్ పోల్ సర్వే నిర్వ హించింది. సర్వేలో భాగంగా 6,900 శాంపిల్స్ సేకరించింది.

# కౌంటింగ్ రోజు ర్యాలీలకు అనుమతి లేదు

(మొదటిపేజీ తరువాయి..)

ఉండవని తెలిపారు.

కౌంటింగ్ కేంద్రంలోని ప్రతి మూలను కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందని.. స్ట్రాంగ్ రూం నుంచి లెక్కింపు కేంద్రం వరకు బారికేడ్లు, పటిష్ఠ భద్రత ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.17 లక్షల పోస్టల్ బ్యాలెట్స్ వచ్చాయని చెప్పారు.

ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 276 టేబుల్స్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో లెక్కింపు ఉంటుందని.. మరో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యల్పంగా 13 రౌండ్ల లెక్కింపు వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10 వేల మంది సిబ్బంది పాల్గొంటారని.. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్‌గా కేటాయిస్తామన్నారు. లెక్కింపు రోజు ఉదయం 5 గంటలకు మరోసారి ర్యాండమ్‌గా సిబ్బందిని కేటాయిస్తామని చెప్పారు.

2400 పైగా మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్‌లో పాల్గొంటారని చెప్పారు. కౌంటింగ్ రోజున మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని.. అలాగే ర్యాలీలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ర్యాలీలకు పోలీసులు అనుమతి ఇస్తే చేసుకోవచ్చునన్నారు. శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసుకోవచ్చన్నారు.

# అవును.. జవహర్ రెడ్డి గెలిచారు!

(మొదటిపేజీ తరువాయి..)

గీ పెట్టినా.. ప్రజాస్వామ్యవాదుల కంఠాలు తెగేలా నినదించినా.. సీఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేయించలేక పోయారు. కేంద్రం-ఈసీ ఓట్లుకూడా జమిలిగా ఆయనకే పోలయ్యాయి. లేకపోతే సారు బదిలీ ఆగదన్నది అగ్రహారం ఉవాచ.

నిజమే. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భాగస్వామ్యంలోని ఎన్డీయే కూటమి సైతం, జవహర్రెడ్డిని సీఎస్ తప్పించాలని డిమాండ్ చేసింది. ఆయన జగన్ పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తూ, నిర్ణయాలు తీసుకుంటున్నందున తక్షణం ఆయనను తప్పించాలన్నది కూటమి డిమాండ్. అటు కాంగ్రెస్‌ఓ అదే మాట. ప్రజాసంఘాలు సైతం జవహర్రెడ్డిని సాగనంపాలని నినదించాయి. అయినా ఎక్కడా చలనం లేదు. ఆయన అనుకున్న పని ఆయన చేసుకుంటూ వెళుతున్నారు. ఏబీ వెంకటేశ్వరరావు కేసులో క్యాట్ తీర్పునకు సంబంధించి, స్వయం నిర్ణయాధికాంతో ఉత్తర్వులు ఇవ్వాల్సిన జవహర్ రెడ్డి, సీఎం ఆదేశాల మేరకు హైకోర్టులో సవాల్ చేసినప్పుడు కూడా, కేంద్రం ఈసీ ఆయన ఎటు వైపు.. ఎవరి వైపు.. ఎవరి కోసం ఉన్నారని గ్రహించకపోవడమే వింత.

అయితే సీఎస్ సారుకు అంత బలం ఎక్కడ నుంచి వచ్చింది? అసలు ఆయన బలం ఎవరు? రిటైర్మెంట్కు నెలరోజులే సమయం ఉన్న ఒక సీఎస్కు, ఇన్ని అసాధారణ శక్తు ఎక్కడి నుంచి వచ్చాయన్నది ఇప్పుడు రాజకీయ-అధికార వర్గాల్లో హాట్ టాపిక్. సీఎం జగనన్న అండదండలే జవహరన్నకు బలమన్నది అందరి మూకుమ్మడి తీర్మానం. అలాగయితే మరి.. ఎన్డీయే కూటమిలో ఉన్నప్పటికీ ఈసీ జవహర్ రెడ్డిని ఎందుకు మార్చలేదు? అన్నది అమాయకుల సందేహం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు స్వయంగా డిమాండ్ చేసినప్పటికీ, బదిలీ వర్కవుట్ ఎందుకు కావడం లేదన్నది మరికొందరు అమాయకుల ప్రశ్న. మరి నిజమే కదా? ఆ ప్రశ్నలు వేసినవారు అమాయకులయినప్పటికీ.. వారి ప్రశ్నలు మాత్రం అమాయకం కాదన్నది బుద్ధి జీవుల వాదన.

నిజమే. కేంద్ర రాజకీయాలు ఎప్పుడూ ఒకటి ప్లస్ ఒకటి రెండు కాదు. దానికి బోలెడన్ని లెక్కలుంటాయి. ఇప్పుడంటే లెక్కలు మారి, టీడీపీని బీజేపీ కూటమిలో చేర్చుకుంది గానీ.. అంతకుమందు వరకూ జగనన్న వారికి దత్తపుత్రుడే కదా? ఆయన నోరు తెరిచి అడగటమే పాపం. క్షణాల్లో ఆగమేఘాలపై తీర్చింది పైనున్న పెద్దన్నే కదా? ఈ రాజకీయాలు శాశ్వతం కావు. ఎవరు..ఎప్పుడు ఏ గట్టున ఉంటారో తెలియదు. కాబట్టి పనికొచ్చేవారిని దూరం చేసుకోవడం ఎందుకన్నది భాజపా ఫిలాసిఫీ. ఇలాంటి 'అర్ట్ ఆఫ్ లివింగు'లో, బీజేపీకి బోలెడు గోల్డ్ మెడల్సే ఉన్నాయి. అందులో భాగంగానే ఏపీ సీఎస్ ఇంకా ఆ పదవిలో కొనసాగుతున్నారన్నది.. అగ్రహారం అరుగుల మీద నడుస్తున్న చాయ్ పే చర్చ.

ఈ ఎన్నికల్లో బీజేపీకి గతంలో మాదిరిగా సంపూర్ణ మెజారిటీ రాదని, 80 నుంచి 100 స్థానాలు కోల్పోతుందన్నది సర్వేలు చెబుతున్నమాట. కాబట్టి ఎందుకయినా మంచిదని, ముందుచూపుతో అడుగులు వేయడం అనివార్యం. పైగా జగన్ ఏమీ పరాయివాడేమీ కాదు. నిన్నటి వరకూ తన కమలవనంలో దొడ్డివెనుక సేదదీరిన వాడే. ఆయన వల్ల తను-తనవల్ల ఆయన బాగుపడ్డారు కాబట్టి.. ఆ ఉప్పు తిన్న విశ్వాసంతో ఉభయకుశలోపరిగా, జగనన్న ఒక చిన్న కోరిక కోరి ఉంటారు.

ఆ ప్రకారంగా మాజీ దత్తపుత్రుడు తాజాగా కోరినట్లు, జవహర్ రెడ్డిని సీఎస్ కొనసాగేలా అభయం ఇచ్చి ఉంటుందన్నది బుద్ధిజీవుల అంచనా. అలాగని కూటమిలోని టీడీపీ-జనసేన నారాజ్ కాకుండా.. వారు కోరినట్లే డీజీపీని తప్పించి.. ఇద్దరినీ మెప్పించింది. తరచూ సంతృప్తికర రాజకీయాలను విమర్శించే బీజేపీ.. అంతర్గత సంతృప్తికర రాజకీయం ఇదన్నమాట.

అంటే రేపు ఫలితాల తర్వాత ఏమైనా జరగవచ్చు. ఒకవేళ బీజేపీ బలం తగ్గితే మాజీ దత్తపుత్రుడి అవసరం కూడా రావచ్చు. పైగా రాజ్యసభలో వైసీపీ ఇంకా పందెం కోడి మాదిరిగా బలంగానే ఉంది. పెద్దల సభలో అన్నయ్య పార్టీ మద్దతు అవసరం. ఇంకా ఏడెనిమిది లోక్సభ సీట్లు వస్తే, ఈ గత్తర రాజకీయాల్లో అది కూడా పెద్ద నెంబరే. బిల్లులు గట్టెక్కాలంటే అన్నయ్య పార్టీ అవసరం ఉంది.

కాబట్టి.. దేవుడు శాసిస్తాడు. ఈ అరుణాచలం పాటిస్తాడు అని రజనీకాంత్ డైలాగు చెప్పినట్లు.. పెద్దన్న శాసించారు కాబట్టే, ఇంకా జవహర్ రెడ్డి పదవి భద్రంగా ఉందన్నది విజ్ఞున ఉవాచ. మరి వైసీపీ ఇంతకు కూటమికి శత్రుపక్షమా? మిత్రపక్షమా? అన్నది బాలచందర్ సినిమా మాదిరిగా, ఎవరికివారే చేసుకోవాలి.

ఈ ఎన్నికల ఎత్తుగడలో యుద్ధంలో జవహర్ రెడ్డి గెలిచారు. కూటమి ఓడింది. పరీక్ష ఎలా రాశావన్నది కాదు. పరీక్షలో పాసయ్యారా? అన్నదే ముఖ్యం. ఇన్ని ఒత్తిళ్లు-ఆరోపణలు-విమర్శలు ఫిర్యాదుల పరంపరను సైతం తట్టుకుని నిలబడ్డ జవహర్రెడ్డి ముందు కూటమి సగర్వంగా సవినయంగా ఓడింది.

# పిఠాపురంలో లక్షకు ఐదు లక్షలు బెట్టింగ్

(మొదటిపేజీ తరువాయి..)

విజయం పైన ఎలాంటి అంచనాలను నివేదిస్తాయి? వంటి అనేక అంశాలు ప్రస్తుతం ఏపీ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది.

పవన్ కళ్యాణ్ మెజార్టీ పైనే చర్చ

అయితే తాజాగా పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయం సాధిస్తాడని, రాష్ట్రంలోని అందరికంటే ఎక్కువ మెజారిటీతో పవన్ కళ్యాణ్ గెలవబోతున్నాడని ఇక ఏపీలో పవన్ కళ్యాణ్ మెజారిటీ పైన లక్షకు ఐదు లక్షలు అంటూ బెట్టింగులు కడుతున్నారని ఒక ఆడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది.

### పవన్ పోటీతో పిఠాపురంకు పెరిగిన క్రేజ్

అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో పిఠాపురం నియోజకవర్గానికి దేశవ్యాప్తంగా క్రేజ్ వచ్చింది. లోకల్, నేషనల్ మీడియా కూడా ఏపీ ఎన్నికల ఫలితాలు ఒక ఎత్తయితే, పిఠాపురం నియోజకవర్గం లోని ఎన్నికల ఫలితాలు మరో ఎత్తు అన్నట్టుగా చూస్తున్నాయి. పవన్ కళ్యాణ్ కచ్చితంగా పిఠాపురంలో గెలుస్తారని, ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెడతారని టిడిపి కూటమి నేతలు బల్లగుద్ది మరీ చెబుతున్నారు.

### పవన్‌కు రాష్ట్రంలోనే టాప్ మెజార్టీ

జనసైనికులు అయితే భారీ మెజార్టీతో గెలుస్తాడని చెబుతున్న పరిస్థితి ఉంది. అయితే ఏపీలో రాష్ట్రంలో అందరికంటే పవన్ కళ్యాణ్‌కి ఎక్కువ మెజారిటీ వస్తుందని బెట్టింగ్ రాయుళ్ళు బెట్టింగులు కడుతున్నారు.

ఇక ఈ విషయం తాజాగా ఒక ఆడియోతో వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కంటే, చంద్రబాబు, లోకేష్ కంటే కూడా పవన్ బంపర్ మెజారిటీతో బెట్టింగ్ రాయుళ్లు పందానికి దిగుతున్నారు.

## రేవంత్.. మీవి వికృత పోకడలు..
# అందుకే రావడం లేదు

(మొదటిపేజీ తరువాయి..)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర అవతరణ దినో త్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడు కల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని వెల్లడించారు. తెలం గాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమని, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా.. కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ భావ దారిద్ర్యాన్ని నిరసిస్తున్నానని చెప్పారు. ఇకనైనా వైఖరిని మార్చుకుని సంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 369 మంది ముక్కుపచ్చలారని యువకులను కాల్చి చంపిన కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్క్ అమరవీరుల స్థూపమని కేసీఆర్ తెలిపారు. ఆ స్థూపాన్ని కూడా ఆవిష్కరించు కోనివ్వకుండా అడ్డుపడిన కాంగ్రెస్ కర్కశత్వం తెలంగాణ చరిత్ర పుటల్లో నిలబడిపోయిందని అన్నారు. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను బలిగొన్న పాపం నిశ్చయంగా కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు.

తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దడానికి జరిగిన చారిత్రాత్మక ప్రయత్నమే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అని చెప్పారు. పార్లమెంటరీ రాజకీయ పంథాలో, శాంతియుత మార్గంలో తెలంగాణ సాధన లక్ష్యంగా టీఆర్ఎస్ ఏర్పడటం తెలంగాణ ఉద్యమంలో మేలుమలుపు అని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిపైనా ఆ లేఖలో కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జై తెలంగాణ అనే నినాదాన్ని పలకలేదని.. తెలంగాణ ప్రజలకు ప్రాణ సమానమైన జై తెలంగాణ నినాదాన్ని నోటినిండా పలకలేని మీ మానసిక వైకల్యాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారని తెలిపారు. ఇక ముందైనా తెలంగాణ వ్యతిరేక మానసికత నుంచి బయటపడి జై తెలంగాణ అని నినదించే వివేకాన్ని తెలంగాణ సమాజం మీ నుంచి కోరుకుంటుందని చెప్పారు.

ముఖ్యమంత్రి అయ్యి ఆరు నెలలవుతున్నా ఇప్పటివరకు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సందర్శించకుండా, శ్రద్ధాంజలి ఘటించకుండా తెలంగాణ మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. మీ ప్రవర్తనతో, మీ పార్టీ ప్రవర్తనతో కాంగ్రెస్ ఇప్పటికీ మారలేదు.. ఇక మారదు.. ఇక ముందు మారే అవకాశం లేదని స్పష్టమవుతుందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతున్నది ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని.. బీఆర్ఎస్ పార్టీతో సహా ఉద్యమకారులు, తెలంగాణ వాదులు అభిప్రాయంగా ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న మీ వికృత పోకడలను నిరసిస్తూ.. మీరు నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని తెలియజేయడానికి విచారిస్తున్నామని అన్నారు.

ఇక ముందైనా ఇటువంటి వైఖరిని మానుకొని నిజమైన ప్రగతి కోసం, సంక్షేమం కోసం ప్రయత్నిస్తారని, ఎన్నికల వాగ్దానాలన్నీ త్వరగానే నెరవేరుస్తారనీ ప్రజల మన్ననలు పొందుతారని ఆశిస్తున్నామని అన్నారు.

## తెలంగాణలో
# నువ్వా..నేనా?

(మొదటిపేజీ తరువాయి..)

ఉందని తెలిపింది. బీజేపీ చేవేళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని సర్వేలో వివరించింది. ఎంఐఎం పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపొందే అవకాశం ఉందని చెప్పింది. ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో గతంలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కన్నా ఈ సారి భారీగా తగ్గే అవకాశం ఉందని తన సర్వేలో పీపుల్స్ పోల్ వెల్లడిరచింది. మెదక్, మహబూబ్ నగర్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్-బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోటీ ఉంటుందని విశ్లేషించింది.



## తెదేపా కేంద్ర కార్యాలయంలో సంబరాలు

మంగళగిరి,మహానాడు:

ఎక్సిట్ పోల్స్ కూటమికి అనుకూలంగా రావడంతో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు. స్వీట్లు పంచిన శాసనమండలి సభ్యులు అశోక్ బాబు గారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ..."కూటమి ప్రభంజనం. మెజారిటీ ఎక్సిట్ పోల్స్ ఏజెన్సీలు ఎన్డీఏ కూటమికి అనుకూలంగా వచ్చాయి. జూన్ 4న వెలువడే ఫలితాల్లో కూడా కూటమే విజయభేరి మోగించబోతుంది. జనం నాడి ఏంటో ఎక్సిట్ పోల్స్ లోనే తేలిపోయింది. ఎక్సిట్ పోల్స్ చూసి రాష్ట్రం విడిచి పారిపోవడానికి వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారు" అని అశోక్ బాబు అన్నారు

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
3
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, జూన్ 2024



# ఎన్డీయే వైపే ఎగ్జిట్ పోల్స్

- 40 ఎగ్జిట్‌పోల్స్‌లో ఐదు వైసీపీకి
- మిగిలిన 35 కూటమి వైపే
- లోక్‌సభలోనూ కూటమికే ఓటు
- ఏపీలో కూటమికే పగ్గాలు
- జగన్ సర్కారు పతనాన్ని శాసించిన ఏపీ ఓటర్లు
- వైసీపీకి జై కొట్టిన జగన్ అనుకూల పెయిడ్ చానెల్స్
- మార్పు కోరిన ఆంధ్రా ఓటరు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్‌పోల్స్ అన్నీ ఎన్డీయే కూటమి వైపే అనుకూల ఫలితాలు స్పష్టం చేశాయి. కేవలం 5 సంస్థలు మినహా, మిగిలిన అన్ని ఎగ్జిట్‌పోల్స్‌లోనూ కూటమి విజయదరహాసం చిందించింది. అసెంబ్లీ–లోక్‌సభ స్థానాల్లో సింహభాగం, ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఎగ్జిట్‌పోల్స్ తేల్చేశాయి. గత ఐదేళ్ల నుంచి వైసీపీకి భజన చేస్తున్న కొన్ని మీడియా చానెల్స్ మినహా,

**ఏపీ లోక్‌సభ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్**

| | తెదేపా + | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| ఇండియా టీవీ | 19 - 21 | 3 - 5 | 0 |
| రైజ్ | 17 - 20 | 7 - 10 | 0 |
| చాణక్య స్ట్రాటజీస్ | 17 -18 | 6 - 7 | 0 |
| పయనీర్ | 20 | 5 | 0 |
| పీపుల్స్ పల్స్ | 17 - 19 | 3 - 5 | 0 |
| కేకే సర్వేస్ | 25 | 0 | 0 |
| సీఎన్ఎక్స్ | 19 - 21 | 3 - 5 | 0 |
| ఇండియా న్యూస్ - డీ - డైనమిక్స్ | 18 | 7 | 0 |

మిగిలిన అన్ని చానెళ్లూ టీడీపీనే అధికారంలోకి వస్తుందని కుండబద్దలు కొట్టాయి.

ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయలక్ష్మి తెలుగుదేశం పార్టీనే వరించబోతోందని 35 సంస్థలు ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించిన 40 సంస్థల్లో... చాణక్య, ఆరా మస్తాన్, సీపీఎస్, పర్దాదాస్, జనమత్‌పోల్స్ మినహా.. మిగిలిన అన్ని సంస్థల ఎగ్జిట్‌పోల్స్, ఎన్డీయే విజయం సాధిస్తుందని ఘంటాపథంగా తేల్చిచెప్పాయి. చాణక్య సంస్థ వైసీపీకి 110–120, కూటమికి 55–65బీ ఆరా మస్తాన్ వైసీపీకి 94–104, కూటమికి 71–81బీ సీపీఎస్ వైసీపీకి 97–108బీ పర్దాదాస్ వైసీపీకి 110–120, కూటమికి 55–65బీ జన్‌మత్‌పోల్స్ 95–103, కూటమికి 65–75 సీటు వస్తాయని పేర్కొంది.

పీపుల్స్ పల్స్ వైసీపీకి 45–60, రైజ్ పొలిటికల్ రీసెర్చ్ 48–66, కెకె సర్వే 14–24, చాణక్య స్ట్రాటజీస్ 39–49, స్మార్ట్‌పోల్ 82–90, జంగలం 44–57, పయనీర్ 31, ప్రిజం31, శాన్ సర్వే 60, ఎస్–జెడ్ 48, నెఫోపోల్ 36, ఇండియాటుడే 65–1, సీఎన్ఎన్ న్యూస్ 56, ఏబీపీ న్యూస్ 49, న్యూస్ ఎక్స్ 35, జీ న్యూస్ 50, ఇండియా టీవీ 46, ఆర్‌టివి 54, బిగ్ టీవీ 63, సొసైటీ ఫర్ గ్లోబ్ 59, సీపీఆర్ సర్వే 30, పోల్ స్ట్రాటజీ 49, స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ 45–55, వన్ భారత్ 6–0, పీపుల్స్ రైట్ 35, పీపుల్స్ ఒపీనియన్ 19, ఆలిండియా పీపుల్ సర్వే 29, పవర్ తెలుగు 24, రాకెట్ సర్వే 24,

ఓపెన్‌టాక్ సర్వే 23, పాప్‌కార్న్ మీడియా 11, సర్వే ఫ్యాక్టరీ 24, సీ మ్యాక్ 64, ఎన్ఎఫ్ఓ 30–45, పల్స్ టుడే

**EXIT POLLS REPORT 2024**

| S.NO | NAME OF EXIT POLL | TDP | JSP | BJP | TDP+JSP+BJP | YCP |
|---|---|---|---|---|---|---|
| 1 | PEOPLES PULSE | 95-110 | 14-20 | 02-05 | | 45-60 |
| 2 | RISE POLITICAL RESEARCH | 92-99 | 11-16 | 00-03 | | 48-66 |
| 3 | CHANIKYA | | | | 55-65 | 110-120 |
| 4 | KK SURVEY | | | | 133-144 | 14-24 |
| 5 | ARA MASTAN | | | | 71-81 | 94-104 |
| 6 | CHANIKYA STRATGIES | | | | 114-125 | 39-49 |
| 7 | CPS | | | | 66-78 | 97-108 |
| 8 | SMART POLL | | | | 93-100 | 82-90 |
| 9 | PARDADASS | | | | 55-65 | 110-120 |
| 10 | JANMATH POLLS | | | | 65-75 | 95-103 |
| 11 | JANGALAM | | | | 104-118 | 44-57 |
| 12 | POINER | | | | 144 | 31 |
| 13 | PRIJAM | | | | 115 | 60 |
| 14 | SAN SURVEY | | | | 127 | 48 |
| 15 | S-GED | | | | 139 | 36 |
| 16 | NFOPL | | | | 104-110 | 65-1 |
| 17 | INDIA TODAY | | | | 119 | 56 |
| 18 | CNN NEWS | | | | 126 | 49 |
| 19 | ABP NEWS | | | | 140 | 35 |
| 20 | NEWS EX | | | | 125 | 50 |
| 21 | ZEE NEWS | | | | 129 | 46 |
| 22 | INDIA TV | | | | 121 | 54 |
| 23 | RTV RAVI PRAKSASH | | | | 111 | 63 |
| 24 | BIG TV | | | | 116 | 59 |
| 25 | SOCIETY FOR GLOBE | | | | 145 | 30 |
| 26 | CPR SURVEY | | | | 126 | 49 |
| 27 | POLL STRATAGY | | | | 120-130 | 45-55 |
| 28 | SCHOOL OF POLITICS | | | | 90-105 | 6-0 |
| 29 | ONE BHARATH | | | | 126 | 35 |
| 30 | PEOPLES RIGHT | | | | 156 | 19 |
| 31 | PEOPLE OPINION | | | | 146 | 29 |
| 32 | ALL INDIA PEOPLE SURVEY | | | | 150 | 24 |
| 33 | POWER TELUGU | | | | 151 | 24 |
| 34 | ROCKET SURVERY | | | | 152 | 23 |
| 35 | OPEN TALK SURVEY | | | | 164 | 11 |
| 36 | POP CORN MEDIA | | | | 151 | 24 |
| 37 | SURVEY FACTORY | | | | 111 | 64 |
| 38 | C-MAC | | | | 135-145 | 30-45 |
| 39 | NFO | | | | 104-110 | 65-71 |
| 40 | PULSE TODAY | | | | 120-129 | 45-54 |

OBSERVATION BASED ON 40 EXIT POLLS
35 EXIT POLLS SURVEYS DECLARE TDP
5 EXIT POLLS SURVEYS DECLARE YCP

45–54 స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించాయి. ఇవన్నీ కూటమికి 133–144, 114–125, 115, 127, 139, 104, 145, 120, 90, 156, 150 స్థానాలు ఇవ్వడం గమనార్హం.

కాగా వైసీపీ గెలుస్తుందంటూ ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించిన ఓ సంస్థ.. తాజా ఎన్నికల్లో చిలకలూరిపేట, సత్తెనపల్లి, గుంటూరు–, గుంటూరు–2లో ఒక స్థానం నుంచి తెలుగు దేశం సీటు ఆశించగా, ఆ పార్టీ నాయకత్వం తిరస్కరించినట్లు సోషల్‌మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆ సర్వే సంస్థకు టీడీపీ ఏడాది పాటు.. నియోజవర్గానికి నెలకు 3 లక్షల చొప్పున, 25 నియోజకవర్గాల్లో ఏడాదిపాటు సర్వే నిమిత్తం కాంట్రాక్టు కుదుర్చుకుందన్నది సోషల్‌మీడియా కథనాల సారాంశం.

కాగా మరో సర్వే సంస్థ అధినేత తొలుత టీడీపీ నాయకత్వంతో సర్వే కాంట్రాక్టు కోసం తిరిగారని, కానీ ఆయనలో 'మూర్తీ'భవించిన నైజం వల్ల, ఆ పార్టీ నాయకత్వం సర్వే కాంట్రాక్టును తిరస్కరించగా, ఆయన వైసీపీకి జై కొట్టారన్న ప్రచారం సోషల్‌మీడియాలో జరుగుతోంది.

ఇక వైసీపీకి గత ఐదేళ్ల నుంచి భజన చేస్తున్న కొన్ని తెలుగు మీడియా అగ్ర చానెళ్లు కూడా, పెయిడ్ పద్ధతిలో ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయన్న చర్చ సొషల్‌మీడియా వేదికగా జోరుగా సాగుతోంది.

## ఏబీ వెంకటేశ్వరరావుకు జన చైతన్య వేదిక అభినందన

- వైకాపా వేధింపులకు ఎదురొడ్డి నిలిచారని ప్రశంస
- ప్రజల సమస్యల కోసం పనిచేయాలన్న లక్ష్మణరెడ్డి



విజయవాడ: గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేధింపులకు కక్ష సాధింపులకు గురై రెండుసార్లు సస్పెన్షన్‌ను ఎదుర్కొని న్యాయ పోరాటంలో విజయం సాధించి తిరిగి పోస్టింగ్ దక్కించుకుని పదవీ విరమణ చేసిన డీజీపీ కేడర్ అధికారి ఎ.బి.వెంకటేశ్వం రావును జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అభినందించారు. శనివారం విజయవాడలోని ఆయన స్వగృ హానికి వెళ్లి శాలువా, పుష్ప మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆయన శేష జీవితం ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఎలాంటి చార్జిషీట్ వేయకుండా, ఆధారాలు చూపకుండా నిజాయితీకి మారుపేరుగా ఉన్న నిబద్ధత గల ఏబీని సస్పెండ్ చేయడం కక్ష సాధింపునకు పరాకాష్ట అన్నారు. ఒకవైపు అవినీతిపరులను ప్రోత్సహిస్తూ..మరోవైపు నిజాయితీపరులను పాలనకు దూరంగా ఉంచటం వైకాపా పాలన నైజంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న పౌర సంస్థలను సమన్వయ పరచి రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కీలక భూమిక వహించాలని కోరారు.

## నేడు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కౌంటింగ్

- 34 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు
- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- 5న నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్
- తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

హైదరాబాద్: మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కౌంటింగ్ శనివారం జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. మహబూబ్ నగర్‌లోని 34 ప్రాంతాలలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. చేవెళ్ల, మల్కాజ్‌గిరిలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడంచె ల భద్రత కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ హాలు వద్ద 100 మీటర్ల వరకు అనుమతించరని, లోపలికి ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 12 కేంద్ర బలగాలతో బందోబస్తు ఉంటుందని వివరించారు. 2.80 లక్షల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయని, 276 టేబుళ్లు పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేశామని చెప్పారు. అత్యధికంగా 24 రౌండ్లు చొప్పదండి, యాకూత్‌పుర, దేవరకొండలో ఉంటాయని వివరించారు. అత్యల్పంగా 13 రౌండ్లు ఆర్మూర్, భద్రా చలం, అశ్వారావుపేట్‌లో ఉంటాయని, మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలింగ్ ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. కౌంటింగ్ పూర్తి అయ్యాక ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 5 పోలింగ్ కేంద్రాల్లో వీవీ ప్యాట్‌ల లెక్కింపు ఉంటుందని చెప్పారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుం ది. పోస్టల్ బ్యాలెట్ ఉన్న చోట 8.30 నిమిషాలకు కౌంటింగ్ స్టార్ట్ అవుతుందని తెలిపారు.

### 5న నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్

జూన్ 5న నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ఉంటుందని సీఈవో తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని 24 టేబుళ్లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీ ఏజెంట్లకు బ్రీత్ అనలైజ్ టెస్ట్ అనేది లేదని తెలిపారు. రాజకీయ ర్యాలీలకు అనుమతి ఉండదని, పరిస్థితిని బట్టి అనుమతి ఇస్తారని చెప్పారు. కౌంటింగ్ రోజు మద్యం షాపులు మూసి ఉంటాయని వివరించారు.

## ఏపీలో మూడురోజులు మద్యంషాపులు బంద్

- కౌంటింగ్ నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం
- భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ వెల్లడి

అమరావతి: ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులు మూసివేయా లని నిర్ణయించింది. ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు, అల్లర్లు చెలరేగకుండా ముందుజాగ్రత్త చర్యగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా హోటళ్లు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాల సిబ్బందిని ఆదేశించారు. సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు సిద్ధం

- ప్రతి కౌంటింగ్ హాలులో 14 టేబుళ్లు
- 1075 మంది ఉద్యోగుల కేటాయింపు
- ముందురోజు నుంచి జిల్లాలో 144 సెక్షన్
- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
- అభ్యర్థులు, ఏజెంట్లకు సూచనలు

గుంటూరు: జిల్లాలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సార్వత్రిక ఎన్నికలఓట్ల లెక్కింపుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డైక్ మెన్ ఆడిటోరియం బాలమోహన్ దాస్ హాలులో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటరులో జిల్లా ఎస్పీ తుషార్ డూండితో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఉదయం 8 గంటలకు ప్రారంభ మవుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 30 మంది అభ్యర్థులు, ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాలకు సంబంధించి 132 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. ఓట్ల లెక్కింపు యూనివర్సిటీలోని ఐదు విభాగాలలో జరుగుతుందన్నారు. ఆర్కిటెక్చర్, ప్లానింగ్ కాలేజీ విభాగంలో తాడికొండ, సివిల్ అండ్ మెకానికల్ విభాగంలో మంగళగిరి, తెనాలి, ప్రత్తిపాడు, థర్మల్ సైన్స్ ల్యాబ్ బ్లాక్‌లో పొన్నూరు, ఈసీఈ, ఈఈఈ బ్లాక్ లో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల కౌంటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### ప్రతి కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్

ప్రతి కౌంటింగ్ హాలులో అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు, సంబంధించిన పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 14 టేబుళ్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు సెంట్రల్ బ్లాక్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాళ్లలో ఏజెంట్లు, ఆర్వోలకు టేబుళ్లు, కంప్యూటర్లు, ఫలితాల వివరాలు ఎప్పట కప్పుడు అందించటానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిం దన్నారు. తొలుత గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉదయం 8.00 గంటలకు ప్రారంభమవు తుందన్నారు.

### 1075 మందితో లెక్కింపు

ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు 1075 మంది ఉద్యోగులను మొదటి ర్యాండమైజేషన్ ద్వారా నియమించటం జరిగిందని, వీరికి మొదటి విడత శిక్షణను ఇచ్చినట్లు చెప్పారు. కౌంటింగ్ సిబ్బందికి జూన్ 3న రెండవ ర్యాండమైజేషన్ చేసి అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించి రెండవ విడత శిక్షణ



ఇవ్వటం జరుగు తుందన్నారు. జూన్ 4న రిటర్నింగ్ అధికారులు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన కౌంటింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ చేసి టేబుళ్లు కేటాయించటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ, ఏర్పాట్లపై పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేసినట్లు వివరించారు. ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు అభ్యర్థులు ఒక ఏజెంట్‌ను నియమించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం భద్రత ఉన్న ప్రజాప్రతి నిధులు, ప్రస్తుత మంత్రులు, శాసనసభ్యులు మినహా ఎవరిన్కైనా అభ్యర్థులను కౌంటింగ్ ఏజెంట్లుగా నియమిం చకోవచ్చన్నారు.

### రేపటి నుంచి 144 సెక్షన్

కౌంటింగ్‌కు ముందురోజు నుంచే జిల్లాలో 144 సెక్షన్ విధించటం జరుగు తుందని, జూన్ 3 సాయంత్రం నుంచే మద్యం అమ్మకాలు నిలిపివేయటం జరుగు తుందని తెలిపారు. బాణసంచా అమ్మకాలు నిలిపివేయటం జరిగిందని, విజయో త్సవ ర్యాలీ నిర్వహించరాదని స్పష్టం చేశారు. పోలింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వటం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రం వద్ద నిర్దేశించిన ప్రాంతా ల్లోనే వాహనాలను నిలిపి సంబంధిత కౌంటింగ్ కేంద్రానికి ఏజెంట్లు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పార్కింగ్, కౌంటింగ్ హాళ్లకు చేరుకునే మార్గాలను తెలియచేస్తూ బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి పోటీలో ఉన్న అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది మొబైల్ ఫోన్లు అనుమతిం చరని తెలిపారు. వెలుపల మొబైల్ ఫోన్లు ఉంచటానికి ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాలులోకి పెన్ను, పేపరు మాత్రమే అనుమతించటం జరుగుతుందన్నారు.

### 2500 మందితో బందోబస్తు

జిల్లా ఎస్పీ తుషార్ డూండి మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు నేపథ్యంలో 2500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రీ కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా శనివారం మధ్యాహ్నం నుంచే సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లు, మొబైల్ పార్టీలు, క్యూఆర్టీ టీంలు కొనసాగుతాయన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి పాస్ ఉన్నవారిని మాత్రమే అనుమతించటం జరుగుతుందని, యూనివర్సిటీకి వచ్చే జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్దే వాహనాలను తనిఖీ చేసి ఒక డ్రైవరుతో పాటు పాసులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించటం జరుగుతుందన్నారు. వాహనాలను నిర్దేశించిన ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి జిల్లాలో 115 పికెట్ పాయింట్లు, 70 మొబైల్ పార్టీలు, 56 చెక్ పోస్టులు, 28 క్యూఆర్టీ టీంలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు, స్ట్రైకింగ్ ఫోర్సు, రిజర్వు ఫోర్సు సిద్ధం చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 144 సెక్షన్, 30 యాక్ట్ అమలు జరిగిందని, డ్రై డే కూడా ప్రకటించినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రశాంత వాత వరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, జూన్ 2024

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండండి

- విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావద్దు
- విద్యుత్ అధికారులు, సిబ్బంది సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్, మహానాడు:

కొద్దిరోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో యావత్ విద్యుత్తు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో ఈదురు గాలుల మూలంగా చెట్లు విరిగిపడడం, స్తంభాలు కూలిపోవడం, విద్యుత్ తీగలు ఊడిపడడం వంటి సంఘటనలు సాధారణంగా జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎవరికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా వేను వెంటనే స్పందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రజలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్తు అందు బాటులో ఉంది, సరఫరాలోను ఎ టువంటి అంతరాయం తలెత్తకుండ చర్యలు చేపట్టాలని అన్నారు. లైన్స్ క్లియరెన్స్ (LC) విషయంలోనూ జాగ్రత్త వహించాలని సూచించారు. ఒకేసారి పలు ప్రాంతాల్లో LC ఇవ్వడానికి వీలు లేదు, ఒక ప్రాంతం తర్వాత మరో ప్రాంతంలో LC ఇవ్వాలని సూచించారు. LC తీసుకుంటున్న సమయంలోను స్థానికంగా ఉన్న వినియోగదారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి మొదలు లైన్ మెన్ వరకు అప్రమత్తంగా ఉండాలి, నిరంతరం సమీక్షలు చేసుకుంటూ సమాచారం చేర వేసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి SMA రిజ్వీ, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ సి .ఎం. డి ముషారఫ్ అలీ, ట్రాన్స్ కో jmd శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను

## పరిశీలించిన మంత్రులు జూపల్లి, పొన్నం



హైదరాబాద్, మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్, ట్యాంక్ బండ్ ముస్తాబైంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గౌడ్ పరిశీలించారు. సభా వేదిక, బారికేడ్లు, పార్కింగ్, వీఐపీ కారిడార్, వేడుకలను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులందరికి గ్యాలరీలు, ఎల్ఈడీ స్క్రీన్లు, మైక్ సిస్టం, తదితర సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరి సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది మంది బిడ్డలు తమ ప్రాణాలను ఆర్పించారని, అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ, ప్రజా కవి గద్దర్ పాడిన పొడుస్తున్న పొద్దు మీద ... అనే పాటలు యావత్ తెలంగాణ సమాజానికి స్ఫూర్తిని, శక్తినిచ్చాయని పేర్కొన్నారు.

ప్రపంచంలోనే అతి గొప్ప ఉద్యమంగా నిలిచిందని, తెలంగాణ రాష్ట్రం కూడా అదే స్థాయిలో అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకున్నారని, కానీ వారి అకాంక్షలకు అను గుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన సాగలేదని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ఎంతో తేడా ఉందని చెప్పారు. తెలంగాణ ఏవిధంగానైతే ఉండాలని ప్రజలు స్వప్నించారో.. అదేవిధంగా నేడు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

### హనుమంతుని ఆశీస్సులతో

## ప్రజలందరూ చల్లగా ఉండాలి

- తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు, మహానాడు

హనుమాన్ జయంతి సందర్భంగా ఉయ్యూరు 16వ వార్డులోని హనుమాన్ నగర్‌లో వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన రాజేంద్ర ప్రసాద్ ఇతర నాయకులు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హనుమాన్ నగర్ లో ప్రతి హనుమాన్ జయంతికి భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం చేయడం శుభసూచకమని, అందరూ కలిసిమెలిసి ఐకమత్యంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా భావితరాల వారికి భక్తి మార్గం చూపించిన వారం అవుతామని, హనుమంతుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ చల్లగా ఉండాలని రాజేంద్రప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజుల పాటి ఫణి, ఆలయ కమిటీ సభ్యులు చలపాటి శ్రీను, జంపాన నరసింహా రావు, జంపాన తేజ, మునలయ్య, లంకె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి కార్తె ఎండలతో తీవ్ర ఇబ్బందులు

మహానాడు:

రోహిణి కార్తె ఫలితంగా.. ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు, తీవ్రమైన ఎండ, అగ్ని ప్రమాదాలు, ఉక్క పోతతో ఇబ్బంది పడుతూ ఉంటారు. రోహిణి నక్షత్రం చంద్రునికి సంబంధించిన నక్షత్ర రాశిగా పరిగణించ బడుతుంది.

సూర్య భగవానుడు రోహిణి నక్షత్రంలో ప్రవేశించి నప్పుడు, చంద్రుని చల్లదనం తగ్గుతుంది. దీని కారణంగా కొన్ని ప్రదేశాలలో ఈ సమయంలో రాత్రి పగలు అనే తేడా లేకుండా తీవ్రమైన వేడి ఉంటుంది.

ప్రస్తుతం రోహిణి కార్తె జరుగుతుంది. సూర్య భగవానుడు రోహిణి నక్షత్రం లోకి ప్రవేశించి నప్పుడు వేడి రోజురోజుకీ పెరుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోహిణి కార్తె లోని ఎండలకు రోళ్లు, రోకళ్లు పగులుతాయని పెద్దలు చెప్పిన విషయం మన మనలో మెదలాడుతూ ఉంటుంది.

వేసవిలో ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే.. ఇక ఎండా కాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు



అంటే మండుతాయి.

ఈ ఏడాది రోహిణి కార్తె రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8వ తేదీతో ముగుస్తుంది.

## ప్రెస్ కౌన్సిల్‌కు సాక్షిపై ఫిర్యాదు చేశాం

- సజ్జలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం వైసీపీ నేతలకు షాక్‌ను ఇచ్చింది
- అది జిర్ణించుకోలేక సాక్షిలో చంద్రబాబుపై తప్పుడు రాతలు
- దమ్ముంటే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ చంద్రబాబుపై సజ్జల ఫిర్యాదు చేసుకోవచ్చు
- చేతిలో పేపరు ఉందని ఇష్టం వచ్చినట్లు రాయడం సిగ్గుచేటు
- ఓటమి భయంతో ఇష్టం వచ్చినట్లు న్యూస్ రాసుకుని క్యాడర్‌ను కాపాడుకోవాలని చూస్తున్నారు
- తప్పడు రాతలకు వైసీపీ నేతల తప్పుడు పనులకు త్వరలోనే గుణపాఠం తప్పదు
- టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు

మంగళగిరి,మహానాడు:

సకల శాఖ మంత్రి సజ్జలపై ఎఫైఆర్ నమోదు అవ్వడం, వైసీపీ నేతలు షాక్ లో ఉండటంతో ఎక్కడ కార్యకర్తలు దూరం అవుతారోనని.. వైసీపీ సొంత పేపర్‌లో చంద్రబాబుపై తప్పుడు రాతలకు పూనుకున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మండి పడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రదాన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లడారు.

ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ.. బ్లూ మీడియాలో వార్తలు చూస్తుంటే పూర్తిగా దిగజారిపోయారనిపిస్తుంది. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు గా వ్యవహరిస్తున్నారు. రాత్రిని పగలు... పగలుని రాత్రి అని రాయడం ఎంత అబద్దమో అలానే రాస్తున్నారు. చీఫ్ ఏజెంట్ల మీటింగ్ కు చంద్రబాబు రాకుండానే వచ్చినట్లు తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు. చంద్రబాబు హైదరబాద్‌లో ఉన్నారు.

అచ్చెన్నాయుడు రావాల్సి ఉండగా అనారోగ్యంతో ఆయన రాలేదు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, పల్లె రఘునాథ రెడ్డి, మాజీ ఐఏఎస్ కృష్ణయ్య, మాజీ సెర్ప్ సీఈఓ కృష్ణమోహన్, శ్రవన్ కుమార్, నేను ఆ ప్రోగ్రామ్‌లో పాల్గొని కౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్ధేశం చేశాం, వారి డౌట్లను నివృత్తి చేశాం.

అవసరమైతే తిరగబడమని చెప్పడం సజ్జల అహంకార పూరిత చర్యలకు నిదర్శం. సజ్జల మీద ఎఫైఆర్ రిజిస్టర్ అవ్వడం వైసీపీ నేతలకు షాకింగ్ న్యూస్. అది ఓర్వలేక సాక్షిలో తప్పుడు రాతలు రాస్తున్నారు. ఇంతకంటే దిగజారుడు తనం లేదు. సజ్జలకు దమ్ముంటే చంద్రబాబు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడారని పోలీసులకు ఫిర్యాదు చేసుకోవచ్చు. సజ్జల పతనం స్టార్ట్ అయ్యింది. వైసీపీ ఇక ఉండదని జగన్ కు కూడా అర్థం అయ్యింది. వైసీపీ నేతలలో ఇంకా మార్పు రాలేదు.. జూన్ 4 తరువాతే వారిలో మార్పు స్టార్ట్ అవుతుంది. ప్రెస్ కౌన్సిల్ కు సాక్షిమీద ఫిర్యాదు చేశాం.

చంద్రబాబు నాయుడు రాని మీటింగ్ కు ఆయన వచ్చి



మాట్లాడినట్లు రాయడం కంటే సిగ్గుమాలిన చర్య ఇంకోకటి లేదు. ఖచ్చితంగా వైసీపీ నేతలు ప్రతి పాపాని మూల్యం చెల్లించు కుంటారు.

చంద్రబాబుపై వ్యక్తిగతంగా రాసింది. టీడీపీ నేతలు ఇబ్బంది పెట్టిందానికి తప్పకుండా గుణపాఠం ఉంటుంది. చేతిలో పేపరు ఉందని ఇష్టం వచ్చినట్లు రాయడం సిగ్గుచేటు. ఓటమి భయంతో ఇష్టం వచ్చినట్లు న్యూస్ రాసుకుని క్యాడర్ ను కాపాడుకోవాలని చూస్తున్నారు.

గుడపాటి లక్ష్మీణారాయణ మాట్లాడుతూ.. సజ్జలపై తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు రిపోర్టు ఇచ్చాం. ఆ రిపోర్టు ను ఆధారంగా తాడేపల్లి స్టేషన్ ఆఫీసర్ ఆర్పీ యాక్ట్ 153%వా%, 505 క్లాజ్ 2, 125 కింద కేసు నమోదు చేశారు. ఎఫైఆర్ రిజిస్టర్ చేసి ఇన్వెస్టిగేషన్ స్టార్ట్ చేశారు. విట్ నెస్ లకోసం మాకు ఫోన్ చేసి మా నుండి స్టేట్ మెంట్ తీసుకున్నారు.

## వైసీపీ నేతలకు నిద్ర పట్టడంలేదు

- జగన్ రెడ్డి అరాచక పాలనకు సమయం దగ్గర పడింది
- వైసీపీ నేతలు గుండెలు లబ్ డబ్ అని కొట్టుకుంటున్నాయి
- లండన్ నుండి వచ్చిన జగన్ మొట్టికాయలు వేయడంతో కారుకూతలు కూస్తున్న నేతలు
- చంద్రబాబు ఎక్కడి వెళ్లాడో చెప్పాలంటూ బుకాయింపులు
- చంద్రబాబు ఎక్కడికి వెళితే వీళ్లకు ఎందుకు?
- జగన్‌లా చంద్రబాబుపై కేసులు లేవు
- జగన్ రెడ్డి తీసుకున్నట్లు... కోర్టులో పర్మిషన్ తీసుకుకోవాల్సిన అవసరం చంద్రబాబుకు లేదు
- అధికారం పోతున్నా... కరెంట్ బిల్లులు పెంచి జగన్ మరోసారి జనం నడ్డి విరిచాడు
- ప్రజలు, వ్యాపారస్తులపై పెను భారం వేశాడు
- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి ప్రజ సొమ్ములతో విమానాలు హెలికాప్టర్లలో తిరుగుతున్నాడు
- టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్



మంగళగిరి,మహానాడు:

పోతూ పోతూ మరోసారి కరెంట్ బిల్లులు పెంచి జనం నడ్డిని జగన్ రెడ్డి విరిచాడని.. వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్ మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

దూండి రాకేష్ మాట్లాడుతూ.. ప్రజల సొమ్ములతో హెలికాప్టర్లు, విమానాల్లో తిరుగుతూ ప్రజలను అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అప్పుల ఊబిలోకి నెట్టాడు. జగన్ రెడ్డి అరాచక పాలనకు ముగింపు పడింది. వైసీపీ నాయకులు చేసిన తప్పులు వారి కళ్ల ముందు కనిపిస్తున్నాయి. వైసీపీ నేతలు గుండెలు లబ్ డబ్ అని కొట్టుకుంటున్నాయి. భవిష్యత్ ఏంటో తెలియక మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి గుళ్ల చుట్టూ తిరుగుతున్నాడు.

విదేశాల నుండి తిరిగి వచ్చిన జగన్ మొట్టికాయలు వేయడంతో బూడిద రమేష్ ప్రెస్ మీట్ పెట్టాడు. చంద్రబాబు బాబు పర్యటన వివరాలు బయట పెట్టాలంటా?లోకేష్ ఎక్కడికి వెళ్లాడో చెప్పాలంటా. నువ్వు ఎవరు అడగడానికి జోగి రమేష్.. నీకేంటి సబంధం.. నువ్వు ఎందుకు అడుగుతున్నావ్? మీ నాయకుడు ఎక్కడానికి వెళ్లినా కోర్టుకు సమాధానం చెప్పుకోవాలి.

మానాయకుడు ఎవరికి చెప్పుకోవాల్సిన అవసరంలేదు. మీ నాయకుడు దావోస్ వెళతానని... ఎక్కడికి వెళ్లాడో మీరే సమాధానం చెప్పాలి. మీ నాయకుడు రావడానికి వీల్లేదని అక్కడి ఎయిర్ పోర్టులో ఆపేశారు. లండన్ వెళుతున్న జగన్ రెడ్డి విమానం గాల్లోనే గిరగిర తిరిగి ఎమ్మార్డ్ ఎయిర్ పోర్ట్ లో ఎందుకు ఆగింది. చంద్రబాబు లోకేష్ గురించి మాట్లాడే ముందు మీ నాయకుడు పాస్ పోర్టులు ఎక్కడ ఉన్నాయో చూసుకోండి.

ఓటమి భయంతో జనాలకు పక్కదారి పట్టించడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలు నిద్ర కూడా పోకుండా చంద్రబాబు వారి కలలోకి వస్తున్నాడు. లోకేష్ రెడ్ బుక్ లో వీళ్ల పేర్లు అన్ని ఉన్నాయి. ప్రజల సొమ్ములతో జగన్ రెడ్డి పబ్బం గడిపాడు. వేల కోట్లు అప్పులు చేశాడు.. పక్కనే పది కిలోమీటర్ల దూరానికి హెలికాప్టర్ వాడి ప్రజలు సొమ్ములు దుర్వినియోగం చేశాడు.

రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడు. ఒక వేలు చంద్రబాబువైపు చూపిస్తే మిగిలిన నాలుగు వేళ్లు మీవైపే చూపిస్తాయి. వైసీపీ నేతలు ఇది తెలుసుకోవాలి. మీలాగా 36 కేసులు మా నాకుడిపై లేవు.. మీ లాగా కోర్టుల్లో పర్మిషన్ పెట్టుకుని వెళ్లాల్సిన అవసరం మా నాయకుడికి లేదు. మీకు లాగా ఒక దేశానికి వెళ్తామని మరోదేశానికి దొంగదారిన వెళ్లి పబ్బం గడుపుకోవాల్సిన అవసరం మా నాయకుడికి లేదు

నాలుగురోజులు ఆగితే అందరి లెక్కలు తేలుతాయి. సత్రాల ఆస్తులు అమ్ముకున్న దౌర్భాగ్యుడివి నీవు జోగి. వైసీపీ నాయకులు జాగ్రత్తలు తీసుకోవాలి... జగన్ రెడ్డి ఉచ్చులో పడితే మూల్యం చెల్లించుకుంటారు. జగన్ హిప్నటైజ్ కు గురైతే ఇబ్బందులు పడతారు. జనం ఓట్లు వేశారు. ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో గెలవబోతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. చట్టాలను అతిక్రమించిన వారికి, వ్యవస్థలను నాశనం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతాం. వ్యాపారస్తుల ఇబ్బందులను చంద్రబాబు సెట్ రైట్ చేస్తారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 02, జూన్ 2024

# తెలంగాణ ద్రోహుల పార్టీ కాంగ్రెస్

- ఎప్పుడైనా జై తెలంగాణ అన్నావా రేవంత్?
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ భవన్‌లో శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సోనియా ఇచ్చింది ... కాంగ్రెస్ తెచ్చిందని బూటకపు ప్రచారం చేస్తోంది. 1969 ఉద్యమంలో 369 మందిని కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టన పెట్టుకోలేదా? అని ప్రశ్నించారు. ఆ ఉద్యమం లో అమరులకు గుర్తుగానే గన్ పార్కు దగ్గర స్థూపం కట్టారన్న విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. మలిదశ ఉద్యమంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది విద్యార్థులను, యువకులను కాంగ్రెస్ బలి తీసుకుంది...కాంగ్రెస్ చరిత్ర అంతా మోసం, దగా అని మండిపడ్డారు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టి పోరాడకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. నీలం సంజీవరెడ్డి నుంచి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వరకు కాంగ్రెస్‌ది ద్రోహాల చరిత్రే. ఈ రోజు కాంగ్రెస్ ఉత్సవాలు జరపడం అంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఏనాడూ జై తెలంగాణ అనని రేవంత్ సీఎం కుర్చీలో కూర్చున్నాడు..ఈ ఆరు నెలల్లో తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గరకు వెళ్లలేదు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో తెలంగాణ ఉత్సవాలు జరపడం తెలంగాణవాదులు ఎవరూ హర్షించడం లేదు.




తెలంగాణ ద్రోహుల చేతికి రాష్ట్రం వెళ్లిందన్నారు. రేవంత్ రెడ్డి జై తెలంగాణ ఎందుకు అనడం లేదు ..ఆయన ఆంధ్రా సంతతి వాడా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే మూడురోజుల ఉత్సవాలను తెలంగాణ వాదులు విజయవంతం చేయాలని కోరారు.



# విద్యుత్ అధికారులకు చింతమనేని ఫోన్

- రైతులు ఇబ్బంది పడుతున్నారు...స్పందించండి
- పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను పరిష్కరించాలని వినతి

దెందులూరు:

మీ వల్ల నారుమళ్లు పోసే సమయంలో రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారు...సత్వరమే చర్యలు చేపట్టాలని దెందులూరు టీడీపీ అభ్యర్థి చింతమ నేని ప్రభాకర్ విద్యుత్ శాఖ అధికారులను కోరారు. పెదవేగి మండలం దుగ్గిరాల లోని కార్యాలయంలో శనివారం పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు–విద్యుత్ శాఖ జాప్యంపై పలువురు రైతులు చింతమనేనికి గోడు వెళ్లబోసు కున్నారు. దాంతో విద్యుత్ అధికారులతో చింతమనేని ఫోన్ చేసి మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ ఘటనల్లో పోలీసు శాఖ ఉదాసీనతపై విద్యుత్ సీఎండీ, రాష్ట్ర డీజీపీకి లేఖ రాయాలని సూచించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. నారుమళ్లు వేసే సమయంలో రైతులు తమ పొలాలకు ట్రాన్స్‌ఫార్మర్లు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారని, సత్వరమే ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# నాడు బలిదేవత..నేడు దేవత అయిందా?

- రాచరిక ఆనవాళ్లు ఉంటే వీటిని కూడా మార్చండి
- అమరుల కుటుంబాలను ఇప్పటికైనా ఆదుకోండి
- బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్:

రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వ లోగోను మారిస్తే కొన్ని పట్టణాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.



పట్టణాలు, జిల్లాలో పేర్లలో కూడా రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని వాటిని కూడా మార్చాలని కోరారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1.ఆదిలాబాద్(ఎదులాపురం)గా 2. నిజామాబాద్ (ఇందూరు)గా 3.జహీరాబాద్ (పెద్దెక్కిలి)గా 4..కరీంనగర్ (ఎలగందల)గా 5.సికింద్రాబాద్ (లష్కర్ లేదా ఉల్వులు)గా 6. మహబూబ్ నగర్ (పాలమూరు)గా 7. మహబూబాబాద్ (మానుకోట)గా పేర్లు ఇంకా స్థానికులు వాడుతున్నారు. వాటిని కాంగ్రెస్ సర్కారు అధికారికంగా పునరుద్ధరించి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని సూచించారు. నిరంకుశ పాలన సాగించిన ముస్లిం పాలకుల గుర్తులను, ఆనవాళ్లను తెలంగాణ నుంచి లేకుండా చేయాలనేది తమ డిమాండ్ అని తెలిపారు. ముస్లిం పాలకుల గుర్తయిన చార్మినార్‌ను తొలగించే దమ్ము, ధైర్యముందా అని ప్రశ్నించారు. నిజంగా రాచరికపు గుర్తులను తొలగించాలనే చిత్తశుద్ధి నిజంగానే ఉంటే... తెలంగాణ నుంచి దురాక్రమణదారులైన ముస్లిం పాలకుల ఆనవాళ్లు లేకుండా చేయాలి, ప్రజల ఆదరణ పొందిన కాకతీయుల వంటి హిందూ పాలకుల గుర్తులను తొలగించడం సరికాదని తెలిపారు. ఇక ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన మహేశ్వర్ రెడ్డి...ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## అమరుల కుటుంబాలను పట్టించుకోండి

తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, వారి తల్లి లేదా తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేలు అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వానికి.... తెలంగాణ ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన బీజేపీ నేతలను విస్మరించడం సరికాదన్నా రు. ఉద్యమ సమయంలో తెలంగాణకు సోనియా గాంధీ బలి దేవతగా మారారని ఆరోపించిన ఆనాటి టీడీపీ నేత, నేటి ముఖ్యమంత్రి ఇప్పుడు బలి దేవతకు భక్తుడిగా మారాడని ఎద్దేవా చేశారు.

# నాడు టీడీపీ.. నేడు వైసీపీ

- ఇద్దరికీ ఎన్నికల్లో అదే టెన్షన్

(రాజా రమేష్)

ఈ నెల రోజులు వైసీపీ బాగా ఇబ్బంది పడింది..

వైసీపీది సేమ్ టిడిపి పరిస్థితి. గత ఎన్నికల్లో అధికార పార్టీగా ఉన్న టిడిపి కోరుకున్నట్టు ఒక్క పని కూడా జరగ లేదు.

ఎలక్షన్ క్యాంపెయిన్ మొత్తం వైసిపి చెప్పినట్టే జరిగింది. అధికారుల మార్పు ఆ పార్టీ సిఫారసుల మేరకే జరిగింది. పోలింగ్ కూడా వారికి లబ్ధి చేకూరేలా నిర్వహించారు.

చంద్రబాబుపై కేంద్ర పెద్దల ఆగ్రహాన్ని నాడు జగన్ సద్వినియోగం చేసుకున్నారు. అయితే ఇప్పుడు అదే పరిస్థితి జగన్‌కు ఎదురయింది.

చివరకు ఈసీ నిర్ణయాలపై కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఒక్కటంటే ఒక్కటి కూడా అనుకూలంగా లేదు. చివరకు పోలింగ్ నాడు సహకరిస్తారనుకున్న యంత్రాంగం ఎదురు తిరిగింది.

ఎంత దాకా పరిస్థితి వచ్చిందంటే.. నిన్నటి వరకు పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చిన సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారిపై.. అదే పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసినంత దాకా.

దీంతో వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అవుతోంది. రేపు అన్నది ఒకటి ఉంది అని గుర్తించుకోండి.. అని అధికారులకు హెచ్చరించే దాకా పరిస్థితి వచ్చింది.

గత ఎన్నికల సమయంలో ఒక్క అధికారి కూడా టిడిపి మాట వినలేదు. ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టారో అంతలా పెట్టారు. ఇప్పుడు అదే అధికారులు వైసీపీకి కూడా ఎదురు తిరిగారు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు.

నెల్లూరు జిల్లా కలెక్టర్ తమకు సహకరించలేదని.. కూటమికి అనుకూలంగా పనిచేసారని సాక్షాత్తు ఆ జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఎలక్షన్ కమిషన్ మొత్తం టిడిపి కూటమికి బాగా సహకరించిందని నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ తెగ బాధ పడిపోయారు.

మంత్రి అంబటి రాంబాబు అయితే తన నియోజక




వర్గంలో రెండు చోట్ల రీపోలింగ్ నిర్వహించాలని ఏకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

పేర్ని నాని అయితే తెగ బాధ పడిపోయారు. తమ ఫిర్యాదులను పట్టించుకోని ఎలక్షన్ కమిషన్.. టిడిపి కూటమి నేతలు ఇలా అడిగారో లేదో యాక్షన్ లోకి దిగుతున్నారని వాపోయారు.

రాష్ట్రంలో శుక్రవారం రెండు ఘటనలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయి.

ఒకటి ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్,రెండు సజ్జల రామకృష్ణారెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు. ఈ రెండు పరిణామాలతో వైసిపికి తత్వం బోధపడింది.

పూర్తిస్థాయి క్లారిటీ వచ్చింది. అధికారుల్లో మార్పు, న్యాయస్థానాల తీర్పులు చూసి మైండ్ బ్లాక్ అవుతోంది. ఎక్కడో తేడా కొడుతోంది అన్న అనుమానాలు బలపడు తున్నాయి.

కేవలం నాయకత్వం మేకపోతు గాంభీర్యం చూపిస్తోం దని.. సగటు వైసిపి అభిమాని ఒక నిర్ణయానికి వచ్చారు.

అయితే సజ్జలపై కేసు నేపథ్యంలో.. రేపు అంటూ ఒకటి ఉంటుందని పేర్ని నాని అధికారులను హెచ్చరించారు.

అయితే ఆయనకు తెలియంది కాదు.. రేపు అనేది ఒక క్లారిటీ రావడం వల్లే అధికారుల్లో మార్పు వచ్చిందన్న విషయం ఆయన తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

వరుసగా జరుగుతున్న పరిణామాలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

## సీఐ నారాయణస్వామిపై
# ఎన్నికల కమిషన్ వేటు

- హైకోర్టు ఆదేశాలతో ఈసీ చర్యలు
- ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ నిర్ణయం

అమరావతి:

హైకోర్టు ఆదేశాలతో కారంపూడి సీఐ నారాయణ స్వామిని ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనపై సిట్ తో విచారణకు ఆదేశించింది. ఇతర పోలీసు అధికారులపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాక్ష్యాలు సమర్పిస్తే విచారణకు సిద్ధమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. గుంటూరు రేంజ్



ఐజీ త్రిపాఠి, పల్నాడు ఎస్పీ మల్లికాగార్గ్, కారంపూడి సీఐ నారాయణ స్వామిలపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుపోవటాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ హైకోర్టులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌పై కోర్టు ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. 24 గంటల్లో నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. అందులో భాగంగా నారాయణస్వామిపై వేటు వేస్తూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది.



# ఒపీనియన్ పోల్స్.. ఎగ్జిట్ పోల్స్

(రమేష్)

శనివారం(జూన్ 1)తో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియనుండటంతో అందరి దృష్టి ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్‌పై పడింది. వాస్తవ ఫలితాలు వెలుబడటానికి ముందే సర్వే సంస్థలు, మీడియా చేసే హడావుడే.. ఈ ఎగ్జిట్ పోల్స్. వీటిని నమ్మొచ్చా..! అంటే అది చెప్పడం కాస్త కష్టం. అచ్చం వాతావరణశాఖ అంచనాల మాదిరిగానే ఉంటాయి. వర్షం పడొచ్చు.. పడకపోవచ్చు అన్నది ఎంత నిజమో.. ఓటర్ నాడి పట్టేశామని సర్వే సంస్థలు చెప్పే ఫలితాలు అంతే వాస్తవం. అలా అని పూర్తిగా కొట్టిపారేయలేం. నిజమైన సందర్భాలు ఉన్నాయి. వ్యతిరేక ఫలితాలు వచ్చిన జాడలూ ఉన్నాయి.

అసలేంటి ఈ పోల్స్.. ఎన్నికల ముందు, తరువాత ఈ హడావుడి ఏంటి..? వీరు నిజంగా ప్రజల నాడి పట్టేస్తారా..! అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఓటర్ అభిప్రాయాన్ని సేకరించడంలో రెండు రకాలు ఉన్నాయి. అందులో ఎన్నికలకు ముందు జరిగేది ఒపీనియన్ పోల్స్ అయితే, ఎన్నికల తరువాత జరిగేది.. ఎగ్జిట్ పోల్స్.

## ఒపీనియన్ పోల్స్..

జాతీయ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి ఒపీనియన్ పోల్స్ సర్వేలు ఏ దశలోనైనా జరగొచ్చు. అంటే, ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు, వచ్చాక.. పొత్తులు గట్రా తేలక ముందు, ఎవరు ఎవరితో జట్టు కడుతున్నారో స్పష్టత రాకముందు కూడా ప్రీ పోల్స్ సర్వేలు చేపడతారు. రాజకీయ ప్రాధాన్యతలపై ప్రజల సెంటిమెంట్‌ను సేకరించడమే ఈ సర్వేల లక్ష్యం.

ఒపీనియన్ పోల్స్ సర్వేలో ఎవరిని ప్రశ్నించాలి..? ఎవరి అభిప్రాయాలు తప్పనిసరి..? అనేది నిర్వాహకులు ముందే నిర్ణయించుకుంటారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, యువత, వికలాంగులు, వృద్ధులు ఇలా అందరిని కలిసి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు. కులం, మతం ప్రాతిపదికన సమాచారాన్ని సేకరిస్తుంటారు. ఈ రకం సర్వేలు ఎక్కువగా రాజకీయ పార్టీలు చేపడుతుంటాయి. ప్రజల్లో తమపై విశ్వసనీయత ఉందా..? లేదా..? అనేది తెలుసుకునేందుకు ప్రీ పోల్స్ పేరుతో హడావుడి చేస్తుంటాయి.

## ఎగ్జిట్ పోల్స్..

పోలింగ్ ముగిశాక వెలువడేవి.. ఎగ్జిట్ పోల్స్. పోలింగ్ రోజే సమాచారాన్ని సేకరిస్తారు. బూత్‌లో ఓటేశాక ఓటర్లు ఇచ్చే సమాధానాలను బట్టి ఏ పార్టీకి ఎక్కువ మంది ఓటేశారు అనే వివరాలను లెక్కగడతారు. ఆ సమాచారం ఆధారంగా పార్టీల ఓటింగ్ శాతం, గెలిచే సీట్ల సంఖ్యను అంచనా వేసి ఎగ్జిట్ పోల్స్ ప్రకటిస్తారు.

ఇటీవల కాలంలో ఈ రకం సర్వే సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కొన్ని కేవలం ఎన్నికల సమయంలో కనిపించి.. ఎన్నికలు ముగియగానే కనుమరుగు అవుతుంటాయి. అందునా, రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఎగ్జిట్ పోల్స్ సర్వేలు చేపిస్తున్న సందర్భాలూ లేకపోలేదు.

## ఏది ఖచ్చితత్వం?

ఒపీనియన్ పోల్ సర్వేలతో పోలిస్తే ఎగ్జిట్ పోల్స్ పట్ల ప్రజలకు నమ్మకం ఎక్కువ. అందులో వాస్తవం లేకపోలేదు. ప్రీ పోల్ సర్వేలో ఓటర్ చెప్పిందే తుది నిర్ణయమని తేల్చేయలేం. అతను ఆ సమయానికి సందిగ్ధంలో ఉండొచ్చు. ఎవరికి ఓటేయాలనేది దానిపై నిర్ణయం తీసుకొని ఉండక పోవచ్చు. అదే ఓటేశాక ప్రశ్నిస్తే కొంతమేర ఖచ్చితత్వం ఉంటుంది.

## నిజంగా ప్రజల నాడి పట్టేస్తారా ?

ప్రజల నాడి పట్టేశాం అని సర్వే సంస్థలు చెప్పేటప్పటికీ.. అందులో వాస్తవమెంత అనేది మాత్రం ఒక్క ఓటరుకే తెలుస్తుంది. పార్టీల కార్యకర్తలు మినహా తాము ఫలానా నాయకుడికి ఓటేశామని సాధారణ ఓటరు బహిరంగంగా నోరు మొదపట్లేరు. ఇరు పార్టీల నేతలు అడిగినప్పుడు 'మీకే వేశాం..' అని బదులిస్తున్నారు. కావున పోల్స్ తమకు అనుకూలంగా వచ్చాయని సంబరాలు చేసుకోకుండా.. ఫలితాలు వచ్చేవరకు ఆగగలరని మనవి.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 02, జూన్ 2024

## నేడు తెలంగాణ ఆవిర్భావ

# దశాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధం

- కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ రాక
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్, ట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లు పూర్తి
- గన్‌పార్క్ అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించనున్న నేతలు
- వేదికపై తెలంగాణ గీతం ఆవిష్కరణ.. అనంతరం సన్మాన కార్యక్రమాలు




హైదరాబాద్,మహానాడు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా వేడుకలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం 9.30 నిమిషాలకు గన్ పార్క్‌లో అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి అమరులైన వారికి నివాళులర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉండనుంది. ఇక వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అధికా రిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియా గాంధీ ప్రసంగం ఉండనుంది. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటిం జెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫొటో సెషన్ అనం తరం కార్యక్రమం ఉండనుంది. ఆదివారం సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభం అవుతాయి. తెలంగాణకు సంబంధిం చిన హస్త కళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30 నిమిషాలకు సీఎం రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి.

### జాతీయ జెండాలతో ఫ్లాగ్ వాక్

స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్‌పై భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు 13 నిమిషాల 30 సెకండ్ల నిడివి ఉన్న జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్రి 8 గంటల 50 నిమిషాలకు 10 నిమిషాల పాటు హుస్సేన్‌సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విర జిమ్మేలా బాణసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

# ఔరా..ఏమి ఎగ్జిట్ పోల్స్!

- మోదీ విలాసం...మోదీ విలాపం
- జగనన్న మోదం...జగనన్న ఖేదం
- ఎందుకు డౌటనుమానం?
- అధినేతలందరికీ తెలుసు
- అందుకే ఆందోళన

అమరావతి,మహానాడు

ఎగ్జిట్ పోల్...ఎగ్జిట్ పోల్...ఎగ్జిట్ పోల్...ఉదయం లేచించి మొదలు ఒకటే గోల. మూడురోజుల్లో ఎవరి తలరాత ఏంటో ఇట్టే తెలిసిపోతుంది. కానీ ఈ ఎగ్జిట్ పోల్ పేరుతో మీడియా సంస్థలు పూనకాలతో చెలరేగిపోయేందుకు బస్కీలు మీద బస్కీలు తీస్తున్నాయి. ఇప్పటికే పోస్ట్ పోల్ పేరుతో యూటూబర్స్ లక్షలకు లక్షల వ్యూస్ గొల్లగొట్టేశారు. ఏపీలో ఫేక్ ఎగ్జిట్ పోల్స్‌నూ మనోళ్లు ట్రోల్ చేశారు. ఇక టీఆర్పీ కోసం శాటిలైట్ చానల్స్ ఎగ్జిట్ పోల్స్‌పై కర్చీఫ్‌లు వేశాయి. మోదీ విలాసం, మోదీ విలాపం కోసం జాతీయ మీడియాల కథలు వినేందుకు జాతీయ పార్టీలు, జగన్ మోదం.. జగన్ ఖేదం వినేందుకు ఏపీలో కూటమి దిగ్గజ్జాలు బొటనవేలిపై నిలబడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయని పొలిటికల్ అన లిస్టులూ.. మాటల తూటాలు పేల్చుతున్నారు. కానీ ఒకటి నిజం జనం మదిలో డౌటనుమా నం పీడిస్తోంది. అటు ఢిల్లీలో.. ఇటు ఏపీ గల్లీలో నాయకులకూ ఎగ్జిట్ పోల్స్ సమాచారం తెలియదా? ఎందుకు తెలియదు.. ఇప్పటికే సోషల్ మీడియాలో అన్ని రాజకీయ పార్టీల పేటీఎం బ్యాచ్‌లు ఎగ్జిట్ పోల్స్ ఊదర గొట్టేశాయి. మళ్లీ ఇప్పుడు శనివారం సాయంత్రం 6.30 గంటల తరువాత డిబేట్‌లతో అరుపులు, కేకల సీన్‌లు అవసరమా?


### క్లారిటీ వచ్చేసింది...

ఏపీ సంగతి చూద్దాం. సాక్షి, ఎన్టీవీ, టీవీ 9 ఈ మూడు చానల్స్ ప్రస్తుతం ప్రజల పక్షం... అదే జగనన్న పక్షం అని అని జనం ఓ నిర్ణయానికి వచ్చేశారు. ఇక పచ్చ మీడియా బిరుదాంకిత ఈనాడు, ఏబీఎన్, టీవీ 5 నూటికి నూరు శాతం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రచార రథాలని ఏపీ జనానికి తెలుసు. మరి ఈ ఆరు చానల్స్ ఎగ్జిట్ పోల్ ఫలితాలను తమ యాజమాన్య పార్టీలకు సమర్పించలేదా? అంటే..అవును మే 14నే ఎగ్జిట్ పోల్ రిజల్ట్ ఆయా రాజకీయ పార్టీల అధినేత లకు..పంచాంగ శ్రవణం చేశాయి. ఏ పార్టీ గెలుస్తుంది? ఏ పార్టీ ఓడిపోతుందో? ఓ క్లారిటీ వచ్చేసింది. అందుకే అప్పుడే జగడాలు తెరమీదకు వచ్చాయి. ఓట్లను మురగబెట్టే వ్యూహం గొడవకు దారి తీసింది. ఓట్ల పెట్టెలు తెరవక ముందే తూచ్ తొండి తొండి అంటూ గగ్గోలు పార్టీ చెలరేగిపోతోంది. ఇక హైకోర్టు తీర్పు వస్తుంది. ఇది సరే.. ఈసీ నిబంధనలకు విరుద్ధంగా ఫేక్ ఎగ్జిట్ పోల్స్‌ను మనోళ్లు ట్రోల్ చేశారు. ఐతే... వైనాట్ 175లో 1 తీస్తే.. మిగిలేది 75. అంటే ఏ పార్టీకి 175 రావు...151 రావు...153 కుదరదు. ఏ పార్టీ గెలిచినా 110.. 65... లేదా 120... 55 ఇదీ సంఖ్య. ఎందుకంటే.. 55 శాతం అక్కా చెల్లెమ్మలు, 60 శాతం అవ్వాతాతలు తమ బిడ్డ జగనయ్యకు ఓటేస్తే.. 66 శాతం మగ మందుబాబులు సైకిల్ ఎక్కి గ్లాజు గ్లాసులో గుటకేశారు. ఇక పనిపాట లేక హైదరాబాద్, బెంగ ళూరు, చెన్నైల్లో అద్దె కొంపల్లో అల్లాడిన నిరుద్యోగుల్లో 40 శాతం మంది ఊళ్లో అమ్మ కొంగులో నవరత్నాలకు ఓటు వేస్తే.. మిగిలినోళ్లందరూ నిరుద్యోగభృతికి ఒక్క చాన్స్ ఇచ్చారు. ఇక మిగిలింది ఉద్యోగులే. ఈ ఐదేళ్లు.. తాము అనుభవిం చిన వ్యథకు శిక్ష వేస్తున్నారు. 4.44 లక్షల ఉద్యోగుల ఓట్లల్లో మెజారిటీ ఓట్లే కీలకం కానున్నాయి. అందుకే అధికార పక్షం ఆందోళనతో అల్లాడుతోంది.

# సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

- సీబీఐపై గత ప్రభుత్వ జీవో రద్దు చేయాలి
- ఫోన్‌ట్యాపింగ్‌పై విచారణ జరిపించాలని వినతి

హైదరాబాద్,మహానాడు



రాష్ట్రంలోకి సీబీఐ అనుమతిని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ కోరాలని బీజేపీ నేత బండి సంజయ్ శనివారం ముఖ్యమంత్రికి లేఖ రాశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర దర్యాప్తు సంస్థలు చేపడుతున్న విచారణలో సమగ్రత, చిత్తశుద్ధి లోపించినట్లు కన్పిస్తోందని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తెలంగాణ ప్రతిష్ట మసకబారిందన్నారు. రాజకీయ ప్రయో జనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలతో పాటు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైనా పూర్తిస్థాయిలో విచారణ జరప కుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు కూడా మారినట్లు తెలిసింది కేసీఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నాలు చేస్తోందనే చర్చ ప్రజల్లో జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యంగా కన్పిస్తోంది. రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మీరే స్వయంగా సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

# సుప్రీంకోర్టుకు పిన్నెల్లి బాధితుడు నంబూరి

- బెయిల్‌ను రద్దు చేయాలని పిటిషన్
- ఈవీఎం ధ్వంసంలో పేరు చేర్చలేదని వెల్లడి

మాచర్ల,మహానాడు



పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందని, ఆయనకు హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపును, బెయిల్‌ను రద్దు చేయాలని నంబూరి శేషగిరిరావు శనివారం సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేశారని, కౌంటింగ్ రోజు కూడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆధారాలున్నా ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టారని వివ రించారు. గుర్తుతెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అను కూలంగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారని తెలిపారు. పై అంశాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకో కుండా ముందస్తు బెయిల్ ఇచ్చిందని, ఆయన నుంచి రక్షణ కల్పించాలని కోరారు.

# తెలంగాణ ప్రదాత తల్లి సోనియమ్మ

- దశాబ్దాల కలలను సాకారం చేశారు
- ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్:

తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను అర్థం చేసుకుని విశ్వసనీ యతకు పట్టం కట్టి కలలను సాకారం చేసిన తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో తొలిసారిగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా మా పాలన కొనసాగుతుందని తెలిపారు.



# ఊపిరి పీల్చుకుందాం..సంబరాలకు సిద్ధం కండి!

- చీకటి పాలనకు విముక్తి పలుకుదాం
- ఊరూరా పండుగ చేసుకుందాం
- పిండి వంటలు వండుకుందాం
- సహపంక్తి భోజనాలు చేద్దాం
- ప్రజాస్వామ్య పరిరక్షణ దినం జరుపుకుందాం

మూడురోజుల్లో ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. అన్ని అనుకున్నట్లు జరిగితే, దేవుడు కరుణిస్తే మంచిరోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఈ రాష్ట్రంలో చీకటి తొలగి కాంతి వచ్చేరోజు సరిగ్గా నాలుగురోజుల దూరంలో ఉంది.

చరిత్రలో కిచకుడు, బకాసురుడు, ఔరంగజేబుల కంటే అత్యంత దారుణమైన, నీచమైన, అధ్వానమైన, దుర్మార్గమైన పరిపాలనలో ఈ రాష్ట్ర ప్రజలు పడ్డ కష్టాలు, కన్నీటి కథలకు ఫుల్‌స్టాప్ పెట్టే రోజు దగ్గరకు వచ్చేసింది.

ఈ చీకటి రోజులకు విముక్తి సంబరాలకు మనం ఇప్పటి నుండే తయారు కావాలి. ఆంధ్ర ప్రజలారా ఊపిరి పీల్చు కుందాం. ఆంధ్ర మాత, మా స్వేచ్ఛకు నీవే తార్కాణం. ఊరురా సంబరాలు ప్లాన్ చేసుకుందాం. వీధి, వాడ తోరణాలు కడు దాం. పూలతో అలంకరణలు చేద్దాం. పిండి వంటలు వండు కుందాం. కేక్‌లు కట్ చేసుకుందాం. వీధిలో, ఊరిలో అందరినీ పిలిచి వెయ్యేళ్ల ప్రజాస్వామ్యం నిలిచేలా పండుగలు చేసు కుందాం. రోడ్డు మీద బట్టీలు కట్టి పలావ్‌లు, పులిహొర, ఉగ్గాని, రాగి సంగటి, పరమాన్నం, పొంగలి వండుకుందాం.. పంచుకుందాం.

జగన్‌రెడ్డి పాలనలో తెగిపడిన విగ్రహాలు, అవమానాలకు గురైన దేవాలయాలు, మసక బారిన మసీదులు, ఆదరణకు నోచుకోని చర్చిలకు మొక్కులు తీర్చుకుం దాం. పూజారులు, ఇమామ్‌లు, ఫాదర్స్‌ను దర్శించి మంచిరోజులు వచ్చాయి అని గుండె ధైర్యం చెప్పి వారి నోరు స్వీట్స్‌తో తీపిచేద్దాం.

వేడుక చేసినా, వంట చేసినా, కేక్ కట్ చేసినా, పండ్లు పంచినా వైసీపీ రౌడీలు తప్ప సమాజంలో అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాలు, అన్ని పార్టీల వారిని కలుపుకుని వెళదాం. సహపంక్తి భోజనాలు చేద్దాం. అందరినీ గట్టిగా ఆలింగనం చేసుకుని ధైర్యం చెబుదాం.



స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అన్నవి ప్రజలకు ఆక్సిజన్ లాంటివి. అవి లేని నాడు బతికినా చచ్చినట్లే. అలా ప్రతిరోజూ చస్తూ జగన్ రెడ్డి పోలీసుల అరాచక పాలనలో ప్రాణాలు ఉగ్గ పట్టుకుని కసిగా బయటకు వచ్చి మీ ఓటు హక్కుతో నిరంకుశ పాలన అంతం చేసిన ప్రతిఒక్కరికీ పాదాభివందనం.

పతంగులు ఎగురేద్దాం. మూడు పార్టీల జెండాలతో మువ్వన్నెల జెండా కూడా ఎగురవేద్దాం. పసుపు, ఎరుపు, కాషాయ రంగుల గొడుగులతో వీధులు నింపి ఎండ రాకుండా మన సందులు అలంకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేద్దాం. ఎద్దుల కొమ్ములకు రంగులు, గుమ్మాలకు రంగులు, రచ్చబండకు రంగులు, ఊరి సెంటర్‌లో ఆ ఊరి పేరు సిమెంట్‌తో రాసి సోషల్ మీడియాలో ఫొటోలు పెట్టుకుం దాం.

ఈ గెలుపు మహిళల గెలుపు, మన చిన్నారుల గెలుపు, మన యువత గెలుపు, మన సీనియర్ సిటిజన్‌ల గెలుపు, మన బడుగు, బలహీన వర్గాల గెలుపు. ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా తమ స్వేచ్ఛ, స్వాత్రంత్ర, ప్రజా హక్కుల కోసం ఎలుగెత్తి పోరాడిన రోజు. ఇది మన ఐక మత్యానికి ప్రతీక అయిన రోజు. మోసం, అబద్ధం, కుట్ర, క్షోభ, అరాచకం నుంచి ప్రజలు తమను తాము విముక్తి చేసుకున్న రోజు.

వారంరోజుల పాటు అందరం హ్యాపీ మూడ్‌లోకి వెళ్లిపోదాం. ఆరు కోట్ల ఆంధ్రుల గుండె మీద చెయ్ వేసుకుని హాయిగా ఉండాల్సిన రోజూ వచ్చేసింది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మన ఆఫీసర్స్‌కు స్వీట్స్ పంచుదాం. ప్రతి పోలీస్ స్టేషన్‌లో మన అధికారులకు కేక్‌లు కట్ చేసి పెట్టి మన ప్రజాస్వామ్యాన్ని కాపా డిన వారికి చేయెత్తి సెల్యూట్ చేసుకుందాం. వీధులలో ఎన్టీఆర్, చిరంజీవి, బాలయ్య, పవన్‌కళ్యాణ్ పాటలు పెట్టి డ్యాన్స్‌లు చేసుకుందాం. గోడల మీద తెరలు వేసి సినిమాలు వారంపాటు వేసుకుందాం. కోళ్లు, మేకలు కోసి మొక్కులు తీర్చుకుందాం. ఓపెన్ టాప్ జీపులలో విజయ యాత్రలు చేసుకుందాం.

చిన్నారులు, పెద్దలు అందరూ ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ దినం రోజు, చీకటి పాలన అంతం అయిన రోజు వీధి వాడ నర్తించండి. హుషారుగా కేరింతలు కొట్టం డి. టపాకాయలు కాల్చండి. ఒక్క వ్యక్తి లేదా ఒక్క పార్టీ ఇలా ప్రజల కనీస హక్కు లు లేకుండా చేసే దినం మళ్లీ రాకుండా కాపలా కాసుకుందాం. ప్రశ్నించే హక్కు ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైనది. ఆ హక్కు లేకుండా చేసే ఏ నాయకుడు అయినా హిట్లర్ వంటి వాడే. గాంధీ, అంబేద్కర్, అబ్రహం లింకన్, మార్టిన్ లూథర్ కింగ్‌ల గురించి తెలుసుకోకుండా మూర?త్వంతో పరిపాలన చేసేవాడే సమాజానికి హానికరం.

జగన్ రెడ్డి అరాచక పాలన అంతంలో ప్రతిఒక్కరి శ్రమ ఉంది. ప్రతిఒక్కరి బాధ ఉంది. బాధ్యత కూడా ఉంది. అందుకే మన పండుగలలో అన్ని పార్టీలు, అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాల వారు తప్పకుండా ఉండాలి. అలా ఉం టేనే ఈ విజయానికి అర్థం ఉంటుంది అన్న నిజం మరువవద్దు.

మన ఆనందం ఆపుకోవద్దు. సంతోషం పంచుకుంటే పది కాలాల పాటు ఉంటుంది. మన ఆరోగ్యానికి మంచిది కూడా. "సైకో పోవాలి, సైకిల్ రావాలి పాట", "హల్లో ఏపీ, బై బై వైసీపీ", కొమరం పులి పాటలు ప్రతి ఇంటిలో, షాప్ లలో మారుమోగాలి. సిద్ధమా? పదండి ఇక టపాసులు సేకరిద్దాం...

- చంద్ర మల్లిపూడి

7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 02, జూన్ 2024

## హైదరాబాద్‌లో భవనాలను కొనసాగించాలని

# తెలంగాణకు ఏపీ సర్కార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మహానాడు:** రాష్ట్ర విభజన జరిగి జూన్ 2తో పదేళ్లు కావస్తుండడంతో ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన పూర్తి కావాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో ఉన్న ఏపీ భవనాలను స్వాధీనం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తమకు కేటాయించిన భవనాలను మరికొంత కాలం కొనసాగించాలని ఏపీప్రభుత్వం ఇప్పటికే కోరింది. దీనిపై సీఎం రేవంత్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.







## హనుమాన్ జయంతి సందర్భంగా

# కన్నా పూజలు

**గుంటూరు:** హనుమాన్ జయంతి సందర్భంగా సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శనివారం గుంటూరు నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రామభక్తి పరాయణుడు, నవ వ్యాకరణుడు, భక్తి భావానికి ఆద్యుడు, విజయానికి చిహ్నం ఆంజనేయ స్వామి. మనో ధ్కైర్యానికి నిజమైన నిదర్శన రూపం.. గురు స్వరూపం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి

# కావాలని పాదయాత్ర

**జగ్గయ్యపేట వినాయక గుడి నుంచి ప్రారంభం**

**ప్రారంభించిన శ్రీరాం చిన్నబాబు**

**విజయవాడ:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని శనివారం ఉదయం పెనుగొండ సతీష్, మహం కాళి ప్రకాష్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట 16వ వార్డు చెరువు బజారుకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరుమలగిరి దేవస్థానానికి పాద



యాత్ర చేపట్టారు. జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కొట్ల సెంటర్ దగ్గర వినాయకుడి గుడి నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమైంది. శ్రీరాం చిన్నబాబు వినాయకుడి గుడి దగ్గర కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు. కేశినేని శివనాథ్(చిన్ని) ఎంపీ కావాలని, శ్రీరాం తాతయ్య జగ్గయ్యపేట ఎమ్మెల్యే కావాలని కోరుకున్నారు.

## అమరవీరుల స్థూపం చుట్టూ


# ఇనుప కంచె!

**హైదరాబాద్:** తెలంగాణ అమరవీరుల స్థూపం ఉన్న గన్‌పార్క్ చుట్టూ ఇనుప కంచెలు దర్శనమిస్తున్నాయి. మాది ప్రజాపాలన, ఇనుప కంచెలు లేని పాలన అన్నారు.. ఇప్పుడు ఇష్టారాజ్యంగా ఇనుప కంచెలు ఏర్పాటు చేస్తున్నారు.. చెప్పేదొ కటి, చేసేదొకటి...



ఇదే స్కాంగ్రెస్ న్కైజమని బీఆర్‌ఎస్ గోదావరిఖని నియోజకవర్గం రామగుండానికి చెందిన పార్టీ నేత షఫీ ఖాన్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఇది ఇనుప కంచెల కాంగ్రెస్ పాలన అంటూ మండిపడ్డారు.

## ఎన్నికలపై వెంకయ్యానాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి:** సార్వత్రిక ఎన్నికల ఏడో విడత పోలింగ్ జరుగుతున్న వేళ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికలు శాంతి యుతంగా జరిగినందుకు నేను సంతోషిస్తున్నాను. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి నందుకు వారు కూడా సంతోషంగా ఉంటారని నేను భావిస్తున్నాను. రాజకీయ పార్టీలు, నాయకులు, వారి అవకాశాలపై నేను వ్యాఖ్యానించదలచుకోలేదు" అని పేర్కొన్నారు.

# వైసీపీకి చుక్కెదురు

**పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఏపీ హైకోర్టు కీలక తీర్పు**

**పోస్టల్ బ్యాలెట్ పై ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్**

**ఈసీ నిబంధనలకు విరుద్ధంగా సీఈవో మెమో ఇచ్చారని ఆరోపణ**

**తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**

**ఈసీ వాదనలతో ఏకీభవిస్తూ తీర్పు వెల్లడి**




**విజయవాడ,మహానాడు:** పోస్టల్ బ్యాలెట్ల అంశంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారంపై ఆర్వో సంతకం ఉంటే సరిపోతుందని, స్టాంపు, హెూదా లేకపోయినా ఫర్వాలేదన్న ఈసీ వాదనలను సమర్థిస్తూ ఏపీ హైకోర్టు నేడు తీర్పు వెలువరించింది.

పోస్టల్ బ్యాలెట్ల అంశంలో వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం-13ఏపై ఆర్వో సంతకంతో పాటు కనీసం చేతిరాతతో అయినా హెూదా వివరాలు రాసి ఉండాలని ఈసీ గతంలో పేర్కొందని, కానీ ఏపీ సీఈవో అందుకు భిన్నంగా మెమో జారీ చేశారని వైసీపీ తన పిటిషన్ లో ఆరోపించింది. సంతకం ఉంటే చాలని, సీల్ లేకపోయినా ఫర్వాలేదని మెమోలో పేర్కొనడం ఈసీ నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొంది.

ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు నిన్న వాదనలు విన్న పిమ్మట తీర్పును నేటికి వాయిదా వేసింది. ఇవాళ ఈసీతో ఏకీభవిస్తూ తీర్పు వెలువరించింది. పోస్టల్ బ్యాలెట్‌పై స్టాంపు లేకపోయినా అది కౌంటింగ్‌కు చెల్లుబాటు అవుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలో వైసీపీ పిటిషన్ ను తోసిపుచ్చింది.

# సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లకు బెయిల్

**బెంగళూరు:** పరువు నష్టం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లకు ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గత భాజపా ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో 40శాతం కమీషన్ వసూలుచేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించిందని, అప్పటి ప్రభుత్వాన్ని ' 40 శాతం కమీషన్ ప్రభుత్వం'గా అభివర్ణిస్తూ పత్రికల్లో పెద్దఎత్తున ప్రకటనలు గుప్పించిందని పేర్కొంటూ భాజపా ప్రధాన కార్యదర్శి కేశవ్ ప్రసాద్ ఆ పార్టీ తరఫున గతంలో పరువు నష్టం దావా వేశారు. వివిధ రకాల ఉద్యోగాలకు భాజపా 'రేటు కార్డులు' పెట్టిందంటూ హస్తం పార్టీ పోస్టర్లు అతికించిందని, తద్వారా తమ పార్టీ పరువుకు భంగం కలిగించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

దీనిపై శనివారం విచారణ చేపట్టిన బెంగళూరులోని ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు సీఎం, డిప్యూటీ సీఎంలకు బెయిల్ మంజూరుచేసింది. ఈ కేసులో సహనిందితుడిగా ఉన్న రాహుల్‌గాంధీని కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. విచారణ అనంతరం సిద్ధరామయ్య మాట్లాడుతూ.. చట్టాన్ని గౌరవిస్తూ కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరైనట్లు చెప్పారు.

'ఇదో సివిల్ కేసు. చట్ట సంరక్షకుడిగా, దానిని గౌరవించే వ్యక్తిగా న్యాయమూర్తి ఎదుట హాజరయ్యాను. కేపీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపైనా కేసు పెట్టారు. తదుపరి విచారణల్లో ప్రత్యక్ష హాజరు నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరాం" అని అన్నారు.

మరోవైపు భాజపా నేతలు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగానే పత్రికల్లో ప్రకటనలు ఇచ్చినట్లు డీకే శివకుమార్ తెలిపారు. ఈ విషయాన్ని న్యాయస్థానం లోనూ ఛాలెంజ్ చేసినట్లు చెప్పారు. ఇలాంటి కేసులను ఎలా ఎదుర్కోవాలో తమకు తెలుసన్నారు. కర్ణాటకలో భాజపా హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే.

40శాతం కమీషన్ కోసం ప్రజాప్రతినిధులు వేధింపులకు గురిచేస్తున్నారనే విమర్శలు వచ్చాయి. ఇదే



విషయాన్ని పేర్కొంటూ అప్పట్లో కర్ణాటక కాంట్రాక్టు అసోసియేషన్ ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి లేఖ రాయడం సంచలనం రేపింది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇది తీవ్ర చర్చనీయాంశం కావడంతోపాటు ఎన్నికల్లోనూ ప్రచారాస్త్రంగా మారింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ దీనిపై భారీ ప్రకటనలు గుప్పించింది.

# రాష్ట్రంలో కూటమి ప్రభంజనమే

**మూడురోజుల్లో రాక్షసపాలన అంతం**

**చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట:** రాష్ట్రంలో రాబోతున్నది కూటమి ప్రభంజనమేనని చిలకలూరి పేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌ను మించిన సీట్లు, ఆధిక్యాలతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడు వైకాపా పాలనకు అసల్కైన కౌంట్‌డౌన్ మొదల్కైందని, ఫలితాల సునామీలో ఆ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోవడం ఖాయమన్నారు. మరో మూడు రోజుల్లోనే రాక్షస పాలన నుంచి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విడుదల్కైన ఎగ్జిట్ పోల్స్‌లో మెజార్టీ సర్వేలు కూటమికే బ్రహ్మరథం పట్టడం ప్రజానాడిని తెలియ జేశాయన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నియోజవర్గం చరిత్రలోనే అత్యధిక ఆధిక్యంతో విజయం అందించబోతున్న చిలకలూరిపేట ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, హామీలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తానని తెలిపారు.

# వైసీపీ అరాచక పాలనకు సమాధి

**వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు**

**వినుకొండ:** అధికార వైసీపీ అరాచక, నియంత పాలనకు రాష్ట్ర ప్రజలు శాశ్వత సమాధి కట్టేశారని వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు అన్నారు. వైసీపీ ఐదేళ్ల వైఫల్యాలు, ప్రజలను పీడిరచుకు తిన్న విధానాలే వారి దారుణ పరాజయా నికి కారణమన్నారు. శనివారం విడుదల్కైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై ఈ మేరకు విజ్ఞతతో తీర్పు ఇచ్చిన ప్రజలకు ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో వినుకొండ నియోజకవర్గానికి భూబకాసు రుడిలా మారిన బొల్లా బ్రహ్మనాయుడు నుంచి విముక్తి కల్పిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నా రు. కనీసం 150కి పైగా స్థానాలతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని స్పష్టం చేశారు.

# డయేరియా మరణాలపై దృష్టిపెట్టాలి: చంద్రబాబు

**అమరావతి:** విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీరు సరఫరా కారణంగానే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిం దని..దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదని అన్నారు.

# ట్రావెల్స్ బస్సు బోల్తా

**- 20 మంది గాయాలు**

**చిలకలూరిపేట:** పల్నాడు జిల్లాలో ట్రావెల్స్ బస్సు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల వద్ద కామాక్షి ట్రావెల్స్ బస్సు బోల్తా కొట్టింది. కామాక్షి ట్రావెల్స్ బస్సు బోల్తా కొట్టిన తరుణంలోనే బస్సులో ఉన్న 20 మందికి గాయాలు కాగా, ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసులు.. అక్కడి కి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాదు నుంచి ఒంగోలు కందుకూరు వెళ్తున్న సమయంలోనే కామాక్షి ట్రావెల్స్ బస్సు బోల్తా కొట్టింది.

# మళ్లీ పెళ్లి ముహూర్తాలు

**- తేదీలు ఇవే!**

మూఢం, శూన్యమాసం కారణంగా కొద్ది రోజులుగా వివాహాలు జరగట్లేదు. జూన్, జులైలో పెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. జూన్ 29, జులై 11, 12, 13, 14, 15 తేదీల్లో మంచి రోజులు ఉన్నాయన్నారు. ఆ తర్వాత చతుర్మాసం కారణంగా ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు శుభ ముహూర్తాలు లేవని, మళ్లీ నవంబర్, డిసెంబర్ నెలల్లో ఉన్నాయని పురోహితులు వివరించారు.

# జూన్ 5లోపు ఏపీలోకి రుతుపవనాలు

**- ఐఎండి**

నైరుతి రుతుపవనాలు జూన్ 5లోపు రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. ప్రీ మాన్సూన్ వల్ల ఏపీలో ప్రస్తుతం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపింది.



2-3 రోజులు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. ఇక కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించాయని చెప్పింది.

# నరసరావుపేట కౌంటింగ్ పరిసరాల్లో ఆంక్షలు

**నరసరావుపేట:** జేఎన్‌టీయూ కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. జూన్ 4న కఠిన ఆంక్షలు అమలుచేస్తామని ఎస్పీ మల్లికాగార్గ్ తెలిపా రు. కౌంటింగ్ కేంద్రం చుట్టుపక్కల డ్రోన్స్ ఎగరవేయడానికి అనుమతి లేదని, అనుమతి లేనిదే చుట్టుపక్కల తిరగరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 01, జూన్ 2024



## భజే వాయు వేగం సినిమా సూపర్ హిట్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ రోజు వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "భజే వాయు వేగం" సినిమా అన్ని చోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్ లోని యూవీ ఆఫీస్ లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ – "భజే వాయు వేగం" సినిమాకు అందరి దగ్గర నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఒక్కరు కూడా నెగిటివ్ గా చెప్పడం లేదు. సాధారణంగా సినిమాలో ఫలానా ఎలిమెంట్ బాగుందని చెబుతారు. కానీ "భజే వాయు వేగం" సినిమా చూసినవాళ్లు కంప్లీట్ మూవీ నచ్చిందని అంటున్నారు. ఈ రేంజ్ సినిమా ఇంత ఎమోషనల్ గా తెరకెక్కి ప్రేక్షకుల మెప్పు పొందడం హ్యాపీగా ఉంది. ఆర్ఎక్స్ 100 కంటే ఎక్కువ ఎమోషన్ ఈ సినిమాలో వర్కవుట్ అయ్యింది. మేము కథను నమ్మి ఎలాంటి మూవీ చేయాలనుకున్నామో, అలాంటి మూవీ చేశాం. సక్సెస్ కూడా మేము ఆశించినట్లే దక్కింది. "భజే వాయు వేగం" సినిమా సక్సెస్ ను దృష్టిలో పెట్టుకుని నా నెక్ట్ మూవీస్ ప్లాన్ చేసుకుంటాను. ఈ సినిమాతో ప్రేక్షకులు నాకు ఇచ్చిన ప్రేమ, ఆదరణను, నా సినిమా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నా తదుపరి సినిమాలు చేస్తూ పనిచేస్తాను అన్నారు.




## పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "గం..గం..గణేశా"


ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం..గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా కనిపించారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన "గం..గం..గణేశా" సినిమా అన్ని ఏరియాల నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ – "గం..గం..గణేశా" సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్, సపోర్ట్ కు థ్యాంక్స్. ఇటీవల కాలంలో మనకు మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ రాలేదు. "గం..గం..గణేశా" పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. మా మూవీకి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రెస్పాన్స్ బాగుంది. ఫస్ట్ మూవీతోనే మా డైరెక్టర్ హిట్ ఇచ్చారు. మా ప్రొడ్యూసర్స్ వంశీ, కేదార్, అనురాగ్ ప్రాజెక్ట్ బాగా వచ్చేందుకు పూర్తి సపోర్ట్ అందించారు. ఈ రోజు రిలీజ్ కాబట్టి ఆయన ఎంత టెన్షన్ పడుతున్నాడో తెలుసు. ముందు ముందు ఇంకా మంచి ప్రాజెక్ట్స్ చేయాలని కోరుకుంటున్నా. "గం..గం..గణేశా"లో వెన్నెల కిషోర్, సత్యం రాజేష్, ఇమ్మాన్యుయేల్, యావర్..ఇలా ప్రతి ఒక్కరి క్యారెక్టర్స్ బాగా వచ్చాయి. ఒక మిస్టికల్ ఎలిమెంట్ కూడా గణేశుడి గురించి ఉంది. అన్నయ్య విజయ్ ఈ సినిమాను రిలీజ్ కు ముందే చూసి బాగుందని చెప్పారు. ఈ వీకెండ్ మా సినిమాకు ఫ్యామిలీస్ తో కలిసి వెళ్లండి. ఎంజాయ్ చేస్తారు అన్నారు.

## హనీమూన్ ఎక్స్‌ప్రెస్ టైటిల్ సాంగ్ రిలీజ్

ఎన్ ఆర్ ఐ ఎంటర్‌టైన్మెంట్స్ యు ఎస్ ఎ సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్ గా నటించిన చిత్రం "హనీమూన్ ఎక్స్‌ప్రెస్". తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ ని నిర్మించారు. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి మూడు పాటలు విడుదల అయి సంగీత ప్రేక్షకుల హృదయాలను దోచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రం లోని టైటిల్ ట్రాక్ ను దర్శకేంద్రుడు కె రాఘవేంద్ర రావు గారు విడుదల చేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "దర్శకుడు బాల నాకు బాగా కావాల్సిన మనిషి, అమెరికా లో చాలా మందికి సినిమా గురించి శిక్షణ ఇచ్చి తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్ లో డీన్ గా పనిచేసాడు, ఇప్పుడు సొంత డైరెక్షన్ లో హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అనే మంచి టైటిల్‌తో చిత్రాన్ని నిర్మించారు.



యువతరం పాప్ సింగర్ స్ఫూర్తి జితేందర్ ఈ టైటిల్ పాటను స్వరపరచి ఆలపించింది. పాట చాలా మెలోడియస్‌గా ఉంది. మా దర్శకుడు బాలకి, నటించిన నటీ నటులకు అందరికి శుభాకాంక్షలు, ఈ చిత్రం మంచి విజయం సాధించాలి" అని కోరుకున్నారు.



## శరవేగంగా పూర్తి కానున్న
# హరి హర వీర మల్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన కెరీర్‌లో తొలిసారిగా హిస్టారికల్ ఎపిక్ వారియర్ మూవీ అయిన "హరి హర వీర మల్లు"లో ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ, 'హరి హర వీర మల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట సహా మచిలీపట్నం ఓడరేవు వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. ఈ సినిమా చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు యావత్ సినీ ప్రేమికులు సైతం చాలా ఆసక్తికరంగా ఎప్పుడెప్పుడు ఈ సినిమా థియేటర్లలో వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సినిమా యూనిట్ నుంచి ఒక కీలక అప్డేట్ వచ్చింది. భారతదేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్ పరమహంస ఈ సినిమాకి సంబంధించిన సినిమాటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ను ప్రారంభించే పనిలో పడ్డారు.

అందులో భాగంగానే నిర్మాత ఏం రత్నం, దర్శకుడు జ్యోతి కృష్ణతో పాటు ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, విఎఫ్ఎక్స్ సూపర్వైజర్ శ్రీనివాస్ మోహన్‌లతో మనోజ్ పరమహంస చర్చిస్తున్న ఒక ఫోటోని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. అంతేకాదు సినిమాకి సంబంధించిన షూటింగ్ త్వరితగతిన పూర్తిచేసేందుకు కొత్త లొకేషన్ల కోసం రెక్కీ కూడా పూర్తి చేస్తోంది. సమాంతరంగా మరొకపక్క ఇప్పటివరకు షూట్ చేసిన సినిమాకి సంబంధించి వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నారు.



## 'మనమే' డబుల్ హిట్
# అవుతుందనే నమ్మకం వుంది

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసిన శర్వానంద్, శ్రీరామ్ ఆదిత్య, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, రామ్స్ స్టూడియోస్ 'మనమే' హైలీ ఎంటర్ టైనింగ్ ట్రైలర్ డైనమిక్ హీరో శర్వానంద్ హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనమే' జూన్ 7వ థియేటర్స్‌లోకి వస్తోంది. ఇప్పటికే ఎట్రాక్టివ్ ప్రమోషనల్ కంటెంట్‌తో మూవీ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మేకర్స్ ప్రమోషన్స్ యాక్టివిటీస్ ని దూకుడుగా చేస్తున్నారు. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేశారు. శర్వానంద్ తన గర్ల్ ఫ్రెండ్ గా నటిస్తున్న కృతి శెట్టి, కిడ్ విక్రమ్ ఆదిత్య ఎయిర్ ప్లేన్ లో వుండగా ఎయిర్ హెూస్టెస్‌తో శర్వానంద్ ఫ్లర్ట్ చేయడాని ట్రై చేస్తున్న సీక్వెన్స్ తో హీరో క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తూ ట్రైలర్ బిగెన్ అయ్యింది. కృతి శెట్టి లైఫ్ లో చాలా స్ట్రిక్ట్. శర్వా లైఫ్ లో జీరో టెన్షన్‌లు, రెస్పాన్స్ బిలిటీస్ లేని కూల్ పర్సన్. ఆమె కోసం తనను తాను మార్చుకోవడం స్టార్ట్ చేసినప్పుడు అసలు ప్రాబ్లమ్స్ ఎదురౌతాయి. ట్రైలర్ లో ఎంటర్ టైన్మెంట్, ఎమోషన్స్ పర్ఫెక్ట్ గా వున్నాయి. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య చాలా మెచ్యూర్ కథను ఎంచుకుని చాలా కేర్ తో హ్యాండిల్ చేసాడు అనేది ట్రైలర్‌లో క్లియర్ గా కనిపిస్తోంది. మూడు పాత్రల చుట్టూ తిరిగే ఈ కథలో అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే అంశాలు ఉన్నాయి.

స్టైలిష్ టేకింగ్, డైలాగ్స్ నెరేటివ్ ని ఆకట్టుకునేలా చేశాయి. శర్వానంద్ తన ఛార్మ్ , స్క్రీన్ ప్రెజెన్స్, చరిష్మాతో మెస్మరైజ్ చేశాడు. యాక్షన్ సీన్స్ స్టైలిష్‌గా ఉన్నాయి. క్యూట్ మూమెంట్ విశేషంగా అలరించాయి. అతని కామిక్ టైమింగ్ అద్భుతంగా వుంది. కృతి శెట్టికి చాలా స్ట్రిక్ట్, కేరింగ్‌గా వుండే క్యారెక్టర్ లో ఆకట్టుకున్నారు. విక్రమ్ ఆదిత్య క్యూట్‌గా ఉన్నాడు. ట్రైలర్ సచిన్ ఖేడేకర్, వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, రాహుల్ రామకృష్ణ, అయేషా ఖాన్ మొదలైన ఇతర ప్రముఖ నటీనటులను కూడా పరిచయం చేసింది.



## 'స్వయంభూ' కోసం
# కెకె సెంథిల్ కుమార్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ'లో దేశం గర్వించేలా చేసిన టెక్నిషియన్ వర్క్ చేస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి అనేక ఎపిక్ మూవీస్ కి పని చేసిన మాస్టర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్ కుమార్ 'స్వయంభూ'లో తన మ్యాజిక్ చూపించనున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చూపిన విధంగా ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఈ టాప్ టెక్నిషియన్ ఇప్పటికే టీంలో చేరారు. మ్యాసీవ్ సెట్స్ తో గ్రాండ్ గా ఈ చిత్రం రూపొందుతోందని మేకింగ్ వీడియో చూస్తే అర్ధమౌతోంది. నిఖిల్‌కి ఇప్పటి వరకు మోస్ట్ ఎక్స్ పెన్సివ్ సినిమా ఇదే. కెకె సెంథిల్ కెమెరా డీవోపీగా చేయడంతో సినిమాలోని విజువల్స్ టాప్ నాచ్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మ్యాసీవ్ సెట్‌లో జరుగుతోంది. నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్ నిఖిల్‌ను సవ్యసాచిలా రెండు కత్తులతో, యుద్ధంలో శత్రువులతో పోరాడుతున్న లెజండరీ వారియర్‌గా ప్రజెంట్ చేస్తోంది. మెరూన్ కలర్ కాస్ట్యూమ్ ధరించి, పొడవాటి జుట్టు, మెలితిప్పిన మీసాలు, గడ్డం, మజిల్ ఫిజిక్, బైసప్స్‌తో బీస్ట్ మోడ్‌లో కనిపించారు నిఖిల్.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144